# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

1.10.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 104 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









02

## రేపు చుక్కా ముక్కా బంద్

దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్ఎంసీ కమిషనర్



03

## కరూర్ ఘటన కలచివేసింది

నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి టీవికె నేత విజయ్ వీడియో సందేశం



04

## చుక్కలు చూపిస్తున్న బంగారం

తాజాగా మరో రూ.1420 పెరుగుదల

లక్షా 61వేలకు చేరిన కిలో వెండి



ట్యాంక్‌బండ్‌పై బతుకమ్మ వేడుకలు

# సద్దుల సంబురం

- ఆకట్టుకున్న మహిళల బతుకమ్మ ప్రదర్శన
- హాజరైన మంత్రులు కొండా సురేఖ, పొన్నం తదితరులు

**హైదరాబాద్ :** సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ చివరి రోజు కావడంతో.. భాగ్యనగరం అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఈ నేపథ్యంలో ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంట్టాయి. మహిళలు రంగురంగుల పువ్వులతో బతుకమ్మలను అందంగా అలంకరిం చారు. బతుకమ్మ చుట్టూ.. చప్పట్లు కొడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. తొమ్మిది రోజులు జరిగే.. బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మగా నిలిచే బతకమ్మ పండుగలో మంగళవారం చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ.

మిగతా 2 లో



## దుర్గా ఉత్సవాల్లో ప్రధాని మోడీ



4

దుర్గా శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఢిల్లీలోని సీఆర్ పార్క్ వద్దనున్న కాలి బరి ఆలయ దుర్గా పూజా మండపాన్ని సందర్శించారు. అష్టమి సందర్భంగా అమ్మవారిని దర్శించి పూజలు జరిపారు. అనంతరం మరో మండపాన్ని కూడా ఆయన దర్శించారు. ప్రధాని వెంట ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా కూడా పాల్గొన్నారు.



02

## తిలక్ వర్మకు సీఎం అభినందనలు

రేవంత్‌రెడ్డికి బ్యాట్ బహూకరించిన క్రికెటర్

ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి

# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం

ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి

స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం

సర్కార్‌పై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నామని హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

03



# పైరసీ చేస్తే కఠిన చర్యలు

04

- ఐబొమ్మకు పోలీసుల ఘాటు హెచ్చరిక
- పైరసీ భూతంపై సినీ పెద్దలకు సివి ఆనంద్ వెల్లడి



'ఇకపై మేం బొమ్మ చూపిస్తాం'.. 'ఐబొమ్మ' నిర్వాహకులకు సీవీ ఆనంద్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటామని, దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నామని స్పష్టం చేశారు. 02



## ఎవరిని మోసం చేయడానికి ఎన్నికలు

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల

.. వివరాలు 3లో



## సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

శివారులో భారీగా గంజాయి పట్టివేత

6కోట్ల విలువ ఉంటుందని అంచనా 02

బాకీ కార్డు గురించి మాట్లాడితే

## మొదటి ముద్దాయి బీఆర్ఎస్సే!



రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసింది మరిచారా

02

మీరు చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం

బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్

## డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం..




కండక్టర్ నిరాకరణతో బస్సుకు అడ్డంగా పడుకుని మహిళ హల్‌చల్

02



## పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

.. వివరాలు 3లో

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..







# డీలక్స్ బస్సులో ఫ్రీ టికెట్ కోసం మహిళ గలాటా

## కండక్టర్ నిరాకరణతో బస్సుకు అడ్డంగా పడుకుని హల్‌చల్

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30:** డీలక్స్ బస్సు ఎక్కిన మహిళ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలంటూ హల్ చల్ చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో చోటు చేసుకుంది. లక్ష్మీ దేవిపల్లి మండలం శేషగిరినగర్ పంచాయతీకి చెందిన బోయ చిట్టి (36) కొత్త గూడెం బస్టాండ్లో ఖమ్మం వెళ్లే డీలక్స్ బస్సు ఎక్కింది. ఆధార్ కార్డు చూపుతూ తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని కండక్టర్ ను అడిగింది. అయితే ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే మహిళలకు ఫ్రీ టికెట్ ఇస్తారని, డీలక్స్ లో ఉచిత ప్రయాణం లేదని కండక్ట ర్ ఆమెకు చెప్పాడు. అయినా వినకుండా తనకు ఫ్రీ టికెట్ ఇవ్వాలని ఆమె కండక్టర్ తో వాదనకు దిగింది. దాంతో కండక్టర్ చిట్టిని చుంచుపల్లి మండలం విద్యానగర్ లో బస్సు నుంచి కిందికి దించాడు. దాంతో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసినమహిళ బస్సుకు అడ్డుగా పడుకొని హల్ చల్ చేసింది. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు చెప్పినా వినక పోవడంతో కండక్టర్ పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మహిళకు నచ్చజెప్పి పంపించారు. మహిళా ప్రయాణికురాలు బస్సుకు అడ్డంగా కూర్చోవడంతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# అక్టోబర్ 2న మద్యం, మాంసం దుకాణాల బంద్

## దసరా అయినా రూల్స్ తప్పవన్న జీహెచ్‌ఎంసీ కమిషనర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** మద్యం, మాంసం ప్రియులకు జీహెచ్ఎంసీ షాకింగ్ న్యూస్ తెలిపింది. అక్టోబర్ 2వ తేదీన మాంసం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రకటించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాంసం దుకాణాలు, స్లాటర్ హౌస్‌లను జీహెచ్ఎంసీ పరిధిలో మూసివేయాలని కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ రోజు దసరా కావడంతో తప్పకుండా మాంసం దుకాణాలు తెలుస్తారని అంతా భావించారు. మహాత్మా గాంధీ జయంతికి మాంసం దుకాణాలు బంద్ చేయాలని జీహెచ్ఎంసీ యాక్ట్ ప్రకారం స్టాండింగ్ కమిటీలో ఆమోదించారని గుర్తుచేశారు. సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులు పర్యవేక్షణ చేపట్టి సరైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈసారి గాంధీ జయంతి రోజునే దసరా రావడంతో మాంసం విక్రయదారులు అయోమయంలో పడ్డారు.మరోవైపు.. అక్టోబర్ 2వ తేదీ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా కూడా మాంసం షాపులతో పాటు మద్యం షాపులను కూడా మూసివేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మహాత్మా గాంధీ జయంతికి తెలంగాణ వ్యాప్తంగా ఈ రూల్‌ను పాటిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగలు ఓకే రోజు వచ్చాయి. ఈ క్రమంలో మద్యం షాపులను ప్రభుత్వం మూసివేస్తూ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో దసరాను ఘనంగా చేసుకుంటారు. అయితే, ప్రభుత్వ నిర్ణయంపై ఏం చేయాలా అనే ఆలోచనలో మద్యం, మాంసం ప్రియులు ఉన్నారు.

# సిమెంట్ లోడుతో గంజాయి సరఫరా

## శివారులో భారీగా గంజాయి పట్టివేత • 6కోట్ల విలువ ఉంటుందని అంచనా




**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** మత్తుపదార్థాల నివారణకు ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా, వాటిని సరఫరా చేసే వారు కొత్త మార్గాలతో వెళుతున్నారు. సిమెంట్ బ్యాగుల మాటున గంజాయిని సరఫరా చస్తూ పట్టుబడ్డారు. దుండగులు ఎక్కడో ఓ చోట అక్రమంగా మాదకద్రవ్యాల రవాణా కొనసాగిస్తూ.. భావితరాల భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్ అంధకారమవుతుంది. ప్రభుత్వం ఎన్ని అవగాహన కార్యక్రమాలు, చర్యలు తీసుకున్న మాదకద్రవ్యాల వ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఈ నేపథ్యంలో మత్తు పదార్థాల నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ టీమ్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ టీమ్ పోలీసులు ఇతర అధికారుల సహకారంతో కలిసి ముమ్మరంగా తనిఖీలు చేస్తూ.. మాదకద్రవ్యాల రవాణాను చాల వరకు అడ్డుకున్నారని చెప్పవచ్చు. ఈ మేరకు ఈగల్ టీమ్ చేపట్టిన దాడుల్లో భారీ మొత్తంలో మత్తుపదార్థాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. తాజాగా మరోసారి నగరంలో భారీగా గంజాయి పట్టిబడింది. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీ మొత్తంలో గంజాయి పట్టుకున్నట్లు రాచకొండ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్ మెట్‌లో భారీగా గంజాయిను పట్టుకున్నట్లు తెలిపారు. గంజాయిని ఒడిశా నుంచి రాజస్థాన్‌కు తరలిస్తుండగా అబ్దుల్లాపూర్ మెట్టు, కొత్తగూడ వద్ద తనిఖీ చేసి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. దుండగులు అతి తెలివితో.. ఆఅఓ వ్యానులో సిమెంట్ బ్యాగుల చాటున గంజాయి దాచినట్లు చెప్పారు. తనిఖీల్లో భాగంగా.. డిసిఎంను తనిఖీ చేయగా.. ఆ సిమెంట్ బ్యాగుల మధ్య 1210 కిలోల గంజాయిను గుర్తించినట్లు పేర్కొన్నారు. గంజాయి విలువ సుమారుగా రూ.6 కోట్లుగా ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. గంజాయిని స్వాధీనం చేసుకుని, ఆఅఓను పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ట్యాంక్‌బండ్‌పై ఘనంగా సద్దుల బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి

ఈ బతుకమ్మ పండుగ స్త్రీ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ క్రమంలో బతుకమ్మ వేడుకల ముగింపు కార్యక్రమం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారకం నుంచి ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మ ఘాట్ వరకు దాదాపు 700 బతుకమ్మలతో మహిళలు ప్రదర్శన నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ, టూరిజం కార్పొరేషన్ ఎండీ క్రాంతి, సంగీత నాటక అకాడమీ ఛైర్మన్ అలేఖ్య పుంజాల, మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారధ, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్ విమలక్క, డిప్యూటీ మేయర్ శ్రీలత తదితరులు.. బతుకమ్మ పాటలకు మహిళలతో కలిసి నృత్యం చేశారు. పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా సచివాలయంపై 3డీ మ్యాప్ లేజర్ షో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... బతుకమ్మ వేడుకలకు గిన్నిస్ రికార్డులు వచ్చేలా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. కొంతమంది గతంలో బతుకమ్మ వేడుకల్లో డిస్కో డ్యాన్స్‌లు ఆడేవాళ్లు. డిస్కో డ్యాన్స్‌ల సంప్రదాయం ఇప్పుడు లేదు. పూర్వీకులు మనకు అందించిన సంప్రదాయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు.





# తిలక్ వర్మకు సీఎం అభినందనలు

## రేవంత్‌రెడ్డికి బ్యాట్ బహూకరించిన క్రికెటర్

## ఒత్తిడిని జయించి బ్యాటింగ్ చేశామని వెల్లడి



**హైదరాబాద్,సెప్టెంబర్ 30:** ఆసియా కప్–2025 ఫైనల్ మ్యాచ్‌లో పాక్‌పై భారత్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంలో కీలకపాత్ర పోషించిన తిలక్ వర్మ తాజాగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా తిలక్ వర్మను రేవంత్ సత్కరించి అభినందించారు. తిలక్ సీఎంకి తన బ్యాట్‌ను బహూకరించాడు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ ఛైర్మన్ శివసేనా రెడ్డి, శాట్స్ ఎండీ సోనిబాల దేవి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. తిలక్ వర్మ ఈ రోజు లింగంపల్లిలోని లేగల గ్రౌండ్‌కు వెళ్లారు. అక్కడ శిక్షణ పొందుతున్న ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించారు. అనంతరం తిలక్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. జట్టు సభ్యులం అందరం కలిసి టీమిండియా గెలుపు కోసం కృషి చేశాం అని ఆసియా కప్ 2025 ఫైనల్ హీరో, తెలుగు ఆటగాడు తిలక్ వర్మ తెలిపాడు. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై మన దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడానని చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్‌లో చాలా ఒత్తిడిలోనే తాను బ్యాటింగ్ చేశానన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అందరం సమష్టిగా కష్టపడ్డాం అని తిలక్ వర్మ పేర్కొన్నాడు. చివరి నిమిషం వరకు నరాలు తెగే ఉత్కంఠ కొనసాగిన విషయం తెలిసిందే. ఓటమి తీరాలకు వెళ్తున్న మ్యాచ్‌కు ఒంటరి పోరాటంతో తిలక్ గెలుపు బాటలు వేశాడు. ఆసియా కప్ 2025 ÷నైల్‌లో తిలక్ వర్మ వీరోచిత పోరాటంతో తెలుగోడి సత్తా ప్రపంచానికి చాటి చెప్పాడు. 53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సులతో 69 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. హైఓల్టేజ్ మ్యాచ్‌లో చెలరేగిన తిలక్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. మనోడిపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తిలక్ సోమవారం యూఏఈ నుంచి హైదరాబాద్ చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో అతడికి ప్రభుత్వ అధికారులు, ఫాన్స్ ఘన స్వాగతం పలికారు. 'చాలా సంతోషంగా ఉంది. ఆసియా కప్ ఇన్నింగ్స్ ఎప్పటికీ గుర్తుంటుంది. అందరం సమష్టిగా కష్టపడ్డాం. నేను చాలా ఒత్తిడిలోనే బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతో ఆడా. పాకిస్థాన్ ప్లేయర్స్ చాలా ఒత్తిడికి గురిచేశారు, అయినా పట్టించుకోలేదు. మ్యాచ్ గెలిచి వారికి ధీటుగా బదులివ్వాలని అనుకున్నా. టోర్నీలో ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ ముందుకువెళ్లాం. నా విజయంలో తల్లిదండ్రులు, కోచ్ దే కీలక పాత్ర. నా క్రికెట్ కెరీర్ కోసం చిన్నప్పటినుంచి ఎంతో కృషి చేశారు' అని చెప్పాడు.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు బాగా ఎండ కాసింది. 2.40 నిమిషాల సమయంలో ఉన్నట్టుండి భారీ వర్షం మొదలైంది. అరగంట పాటు వర్షం దంచికొట్టింది. ఉన్నట్టుండి వర్షం పడ్డంతో జనాలు తీవ్ర ఇబ్బందుపడాల్సి వచ్చింది. మరో నాలుగు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. అల్పపీడన ప్రభావంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వెల్లడించింది. ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించింది. ఇక, అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానాం, ఉభయ గోదావరి జిల్లాలతోపాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రానున్న 24 గంటల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నివారణ సంస్థ అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లకు కీలక సూచనలు చేసింది.

# బాకీ కార్డు గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బీఆర్ఎస్సే!

## బీఆర్ఎస్ బాకీ కార్డులపై మండిపడ్డ పిసిసి చీఫ్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు చేసిన బాకీలకు తమ ప్రభుత్వం ఇప్పుడు వడ్డీలు చెల్లిస్తున్నదని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన మంగళవారం మీడియా సమావేశంలో అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేరిస్తే బాకీ కార్డు అంటారా? అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాంగ్రెస్‌కే సాధ్యమని బిసి రిజర్వేషన్లతో మరోసారి స్పష్టమైందన్నారు. బిసి రిజర్వేషన్లు అమలు చేయడం తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. బిఆర్ఎస్–బిజెపి కలిసి సంసారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలు ఒక్కటై ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాయని అన్నారు. బాకీల గురించి మాట్లాడితే మొదటి ముద్దాయి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అవుతారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ బాకీ కార్డు అంటూ బిఆర్ఎస్ ప్రచారం చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పల రాష్ట్రంగా మార్చిన మీకు బకాయి అనే పదం కూడా పలికే అర్హత లేదన్నారు.

# సినిమాల పైరసీ చేస్తే కఠిన చర్యలు తప్పవు

## పైరసీ భూతంపై సినీ పెద్దలకు సివి ఆనంద్ వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సినీ అభిమానులకు 'ఐబొమ్మ' వెబ్‌సైట్ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ ఓటీటీలో రిలీజైన కొత్త సినిమాలను నిమిషాల వ్యవధిలో పైసా ఖర్చు లేకుండా హెచ్‌డీ క్వాలిటీ అభిమానులకు ఐబొమ్మ అందిస్తోంది. అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్, ఆహా వంటి ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సబ్‌స్క్రిప్షన్ తగ్గడానికి కూడా పైరసీ సైట్ ఐబొమ్మనే కారణం. మొన్నటివరకు కేవలం ఓటీటీలో రిలీజ్ అయిన కంటెంట్ మాత్రమే పైరసీ చేసి తమ సైట్‌లో పెడుతూ వచ్చిన ఐబొమ్మ.. కొద్ది రోజుల నుంచి టాలీవుడ్‌లో రిలీజ్ అవుతున్న కొత్త సినిమాల థియేటర్ హెచ్‌డీ ప్రింట్‌ను సైతం పైరసీ చేసి రిలీజ్ చేస్తోంది. కొన్నేళ్లుగా టాలీవుడ్‌ను పట్టిపీడిస్తోన్న పైరసీ సైట్‌కు సీవీ ఆనంద్ వార్నింగ్ ఇచ్చారు. భారీ పైరసీ ముఠాలను హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను టాలీవుడ్ సినీ పెద్దలకు పోలీసులు వివరించారు. ఈ సమవేశంలో హీరోలు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, నాని, రామ్, నాగచైతన్య.. ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో పటు పలువురు దర్శకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పైరసీ ముఠాల పని తీరును పోలీసులు వివరించారు. సినిమాలు థియేటర్ రిలీజ్ రాకముందే హెచ్‌డీ క్వాలిటీ ప్రింట్లు ఎలా బయటకు వస్తున్నాయో తెలుసుకుని అందరూ షాక్ అయ్యారు. హ్యాకర్లకు, పైరసీ ముఠాలకు బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులే సహకరిస్తున్నారని పోలీసులు స్పష్టం చేశారు. మీటింగ్ సందర్భంగా సీవీ ఆనంద్ పైరసీ ముఠాలకు వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను కూడా అరెస్ట్ చేస్తాం అని చెప్పారు. 'ఐబొమ్మ నిర్వాహకులను త్వరలోనే పట్టుకుంటాము. దాదాపు రూ.2 కోట్లు ఖర్చు చేసి అధునాతన పరికరాలు వాడి పైరసీ ముఠాను పట్టుకున్నాము. ఐబొమ్మ నిర్వాహకులను సైతం పట్టుకుంటాం' అని చెప్పారు. ఐబొమ్మకు చెందిన నలుగురిని ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 1 అక్టోబర్ 2025 కరీంనగర్ 3


# హామీలన్నీ గాలికి ఎగిరిపోయాయి

- ఇంటింటికీ బాకీ కార్డులు పంచుతాం
- ఎంత బాకీ ఉన్నారో నిలదీయాలి
- స్థానిక ఎన్నికల్లో నిలదీసి అడుగుతాం
- సర్కార్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, సెప్టెంబర్ 30:** తెలంగాణ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి గ్యారంటీలకు టాటా చెప్పిండు.. లంకె బిందెలకు వేటపట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. అబద్ధపు హామీలతో నమ్మించి గొంతు కోసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల కార్యక్రమంలో హరీష్ రావు పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం బాకీ పడింది? ఒక్కొక్క మహిళకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క రైతుకు ఎంత బాకీ పడింది? ఒక్కొక్క ఇంటికి ఎంత బాకీ పడ్డదో తెలిసేలా బాకీ కార్డు విడుదల చేస్తున్నాం అన్నారు. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వారు పండుగకు ఊర్లకు వస్తారు. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రతి ఇంటికి బాకీ కార్డు పంపిణీ చేయాలి. గ్రామ నాయ కులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీ టీసీలు, సీనియర్ నాయకులు అందరు కలిసి ప్రతి ఇంటికి పోయి ఈ బాకీ కార్డుని అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ ఇంటికి ఎంత బాకీ పడిందో వివరించాలన్నారు. కాంగ్రెస్ మోసాలను, కాంగ్రెస్ పాలనను ఎండగట్టాలి. ప్రతి ఇంట్లో ఈ చర్చ జరగాలి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కుర్చీలో కూర్చుంటే కేసీఆర్ చేసింది కరెక్ట్ అని రేవంత్ రెడ్డికి అర్థమైంది.. రైతుబంధు ఇప్పుడైతే రూ. 10000 మేము వస్తే రూ. 15000 ఇస్తామన్నారు. పోయిన వానకాలం రైతు బంధు మొత్తానికే ఎగ్గొట్టిండు. పోయిన యాసంగిలో మూడెకరాల వారికి ఇచ్చిండు మిగతా వాళ్లందరికీ ఎగ్గొట్టిండు. ఇప్పుడు పంచాయతీ ఎన్నికలు ఉన్నాయని రూ. 12,000 ఇచ్చిండు. మిగతా మూడు వేలు ఎగ్గొట్టిండు. ప్రతి రైతుకు కాంగ్రెస్ పార్టీ రూ. 75 వేల రైతుబంధు బాకీ పడింది. రైతుబంధు రైతుకి ఇస్తాం. కౌలు రైతుకి ఇస్తామన్నారు. ఒక రూపాయి అయినా కౌలు రైతుకు ఇచ్చారా? కాంగ్రెస్ 4000 పెన్షన్ ఇస్తా అన్నది ఈరోజు వరకు లేదు. అత్తకు, కోడలు ఇద్దరికీ ఇస్తామన్నారు. ఇంటికొక మహిళకు రేవంత్ రెడ్డి రూ. 44 వేల బాకీ పడిండు. రూ. 44000 ఇచ్చినంకనే కాంగ్రెస్ వాళ్ళు ఎవరైనా ఓటు అడగాలన్నారు. 100 రోజుల్లో ఇస్తామని చెప్పి 700 రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీ నెరవేర్చలేదు. మొదటి క్యాబినెట్‌లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తెస్తామన్నారు 30 క్యాబినెట్‌లైనా ఊసే లేదు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీల అమలు గురించి ఎవరైనా అడుగు తారేమో అని రాహుల్ గాంధీ తెలంగాణ ముఖం చూడట్లేదు. రేవంత్ రెడ్డిని ఎవడు నమ్మిటట్టు లేదని రాహుల్ గాంధీ వచ్చి మాటిచ్చాడు. 18 ఏళ్లు నిండిన ప్రతి అక్కకు చెల్లెకు మహాలక్ష్మి కింద రూ. 2,500 ఇస్తామన్నారు. మాట్లాడితే మహిళలను కోటీశ్వరులని చేస్తామంటారు. ఎవరైనా అయ్యారా? ఈ బాకీ కార్డు లోకల్ బాడీ ఎన్నికల్లో బ్రహ్మాస్త్రం. ఇది కాంగ్రెస్ పాలిట ఉరితాడు అవుతుందని హరీశ్‌రావు తెలిపారు. యూరియా బస్తాలు ఇచ్చే తెలివి లేదు కానీ ఊరుకో మద్యం దుకాణం పెడతాడట. బ్రూవర్లు పెడతాడట. బెల్ట్ షాపులు పెడతారట. మొత్తానికి తాగుబోతుల తెలంగాణ చేస్తా అంటున్నడు రేవంత్ రెడ్డి. తులం బంగారం ఏమైంది రేవంత్ రెడ్డి? కనీసం కల్యాణ లక్ష్మి చెక్కుల పైసలు ఇస్తలేవు. విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు అన్నారు ఒక విద్యార్థి కైనా ఇచ్చారా. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తా అన్నావ్ కనీసం 5000 ఉద్యోగాలను ఇచ్చేవా రేవంత్ రెడ్డి అని నిలదీసారు. ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వకపోవడంతో దావఖానాలో సేవలు బంద్ అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజలను ఇంత దగా చేస్తుందని, ఇంత మోసం చేస్తుందని ప్రజలకు వివరించాలి అని హరీశ్‌రావు చెప్పారు.

# పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్

- ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టి
- డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక కృషి
- నగరంలో ట్రాఫిక్ కష్టాలపైనా ఫోకస్
- నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్ చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలీసింగ్ సాధ్యమని, ప్రతి పౌరుడు పోలీసుగా భావించి నేరాల గురించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. సజ్జనార్ పీపుల్ వెల్ఫేర్ పోలీసింగ్ అనే కొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేశారు. ఇందులో లా అండ్ ఆర్డర్ నిర్వహణతో పాటు ప్రజల సంక్షేమంపై కూడా దృష్టి పెడతామని ఆయన వివరించారు. దీనిలో భాగంగా సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, అలాగే నకిలీ వస్తువులు, కల్తీ ఆహారం వంటి వాటిపై కూడా దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని తెలిపారు. అలాగే కొన్ని కీలక అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇందులో డ్రగ్స్ సమస్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వం కూడా దీనిపై దృష్టి పెట్టిందని చెప్పారు. డ్రగ్స్‌కు బానిసలైన యువత, కుటుంబాలు నష్టపోకుండా డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్ట్, స్టాక్ అడ్వైజర్ మోసాలు పెరిగాయని, ముఖ్యంగా పెన్షనర్లు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కష్టపడితేనే డబ్బు వస్తుందని, సులభంగా డబ్బు సంపాదించే పద్ధతులను నమ్మవద్దని కోరారు. మరోవైపు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లను, ఇతర ఆన్‌లైన్ మోసపూరిత యాప్‌లను ప్రచారం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వల్ల ఎంతోమంది కుటుంబాలు నష్టపోయాయని గుర్తు చేశారు. ఇక నగరంలోని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని, రోడ్డుపై ప్రజల సమయం తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. డ్రంకెన్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరిస్తామని, తాగిన మత్తులో డ్రైవింగ్ చేయడం ఒక రకంగా 'రోడ్ టెర్రరిజం' వంటిదని అభివర్ణించారు. అలాగే ముఖ్యంగా మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఇక నగరంలో నేరాలను తగ్గించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, వాటి ప్రాముఖ్యత చాలా ఎక్కువగా ఉందని అన్నారు.

# నిరుద్యోగుల కలలు నిజమవుతున్నాయి

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నిరుద్యోగులు కన్న కలలు గడచిన పది సంవత్సరాలలో కలలుగానే మిగిలాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల కలలను నిజం చేస్తోందని అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా గ్రూప్-1 నియామకాల్లో ఎంపికై స్టాంప్స్, రిజిస్ట్రే షన్ శాఖలో జిల్లా రిజిస్ట్రార్‌లుగా నియమితులైన పలువురు అభ్యర్థులు మంగళవారం సచివాలయంలో మంత్రి మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని అభినందించారు. ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలతో ముందుకు వెళుతోందని, ఈ కీలక సమయంలో కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న అభ్యర్థులపై గురుతరమైన బాధ్యత ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో 2011లో గ్రూప్-1కు నోటిఫికేషన్ జారీ చే యగా, 2018లో భర్తీ ప్రక్రియ పూర్తయిందని గుర్తు చేశా రు. ఏడాదిన్నరలోనే దాదాపు 60 వేలకు పైగా ఉద్యో గాలను భర్తీ చేశామని అన్నారు. ఇది చూసి ఓర్వలేని కొం తమంది ప్రభుత్వంపై విషం కక్కుతున్నారని దుయ్యబ ట్టారు. ప్రభుత్వ ఆలోచనలకు ఆకాంక్షలకు అనుగుణంగా నిజాయితీతో నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలను పెంచాలని కొత్తగానియమితులైన జిల్లా రిజిస్ట్రార్‌లకు మంత్రి సూచించారు.

# డిజిపిగా జితేందర్ పదవీవిరమణ

- ఘనంగా వీడ్కోలు పలికిన పోలీస్ అధికారులు
- తెలంగాణ పోలీసింగ్ అత్యంత నైపుణ్యం కలిగిందని వ్యాఖ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** సాంకేతికతను ఉపయోగించడం, పోలీసులను సమన్వయంగా ఉపయోగించడం ద్వారా తెలంగాణ పోలీసులు అత్యుత్తమంగా పని చేస్తారని పదవీ విరమణ చేసిన డిజిపి జితేంద్ర తెలిపారు. నేషనల్, రాష్ట్ర స్థాయిలలో జరిగిన విపత్తుల నిర్వహణలో ఆయా బృందాల సహకారం ద్వారా ప్రజలను రక్షించడంలో విజయాలు సాధించామని ఆయన గుర్తుచేశారు. అలాగే కొత్త డిప్యూటీ పోలీస్ జనరల్ శివధర్ రెడ్డిని పరిచయం చేస్తూ.. అతని అనుభవం, ఉగ్రవాద, ఇంటెలిజెన్స్, అర్బన్ పోలీసింగ్‌లో నైపుణ్యం రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. పోలీస్ సర్వీస్‌లో 33 సంవత్సరాల ఉన్నతమైన సేవల తర్వాత రాష్ట్ర డిజిపి జితేంద్ర పదవీ విరమణ చేశారు. వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ సీనియర్ అధికారులు, మాజీ అధికారులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు మీడియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ.. 'వీడ్కోలు అత్యంత ఉన్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసారు. మార్చింగ్, బ్యాండ్ ప్రదర్శనలు, గుర్రాల బృందం ప్రదర్శన అద్భుతంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఘనంగా జరిగేందుకు అకాడమీ డైరెక్టర్, సీనియర్ అధికారులు ఎంతో సహకరించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీస్‌లలో తన అనుభవం అద్భుతమైనది అని తెలిపారు. డిజిపి జితేందర్ పదవీ విరమణ చేశారు. డిజిపిగా 14 నెలలపాటు జితేందర్ పనిచేశారు. రాష్ట్ర పోలీసులు డిజిపి జితేందర్ కు ఫేర్ వెల్ పరేడ్ పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. జితేందర్ వీడ్కోలు కార్యక్రమానికి కొత్త డిజిపి శివధర్ రెడ్డి హాజరయ్యారు.

# నార్సింగ్‌లో ఎఫ్‌టీఎల్ ఆక్రమించి నిర్మాణాలు

ఆదిత్య వింటేజ్ నిర్మాణాలను అడ్డుకోని సర్కార్

హైడ్రా తీరును తప్పుపట్టిన ఎంపీ రఘునందన్

**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** నార్సింగ్ పోలీస్ స్టేషన్ ఎదురుగా సర్వీస్ రోడ్డును మింగి ఆదిత్య వింటేజ్ భారీ భవనం నిర్మిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. దీనిపై ఎందుకు దృష్టి పెట్టడం లేదన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ... అడ్డగోలుగా ఆదిత్య వింటేజ్ నిర్మాణాలు చేపడుతున్నారని.. సర్వీస్ రోడ్డు లేకుండా నిర్మాణం చేస్తుంటే ఎలా అనుమతి వచ్చిందని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణం జరుగుతోంద న్నారు. ఎవరి ప్రమేయంతో ఈ నిర్మాణాలు చేస్తున్నారని నిలదీశారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాస్తున్నట్లు తెలిపారు. అలాగే హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు కాపీ పంపుతానని ఎంపీ చెప్పారు. పేదోడి ఇండ్లను అడ్డగోలుగా కూలగొడుతున్నారని... పెద్దలకు ఎలా అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే ఈ నిర్మాణాన్ని ఆపాలన్నారు. నిర్మాణం ఆపకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. హెచ్ఎమ్‌డీఏ అధికారులే కేసులు వేస్తారని.. మళ్లీ వారే అనుమతి ఇస్తారని విమర్శించారు. ఈ నిర్మాణ అనుమతులలో సీఎం రేవంత్ రెడ్డి ఇన్వాల్వ్ అయ్యారా.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇన్వాల్వ్ అయ్యారా అని ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, హద్దులు తొలగించారని క్రిమినల్ కేసులు నమోదు చేశారని.. ఈ నిర్మాణంలో సూట్ కేసులు అందుకుంటున్న మంత్రులు ఎవరో సీఎం రేవంత్ రెడ్డి విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నీతి వాఖ్యలు చెబుతుంటారు.. అందుకే ఆయనకు చెబుతున్నాను.. మంత్రుల మీద చర్యలు తీసుకోమని ఏఐసీసీకి లేఖ రాయండి' అంటూ హితవుపలికారు. వంద శాతం అవినీతి జరిగిందని.. అక్రమ నిర్మాణం జరిగిందని ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు.

# కరూర్ ఘటన కలచివేసింది

నాపై కోపం ఉంటే చర్య తీసుకోండి ● టివికె నేత విజయ్ వీడియో సందేశం



**చెన్నై,సెప్టెంబర్ 30:** కరూర్ తొక్కిసలాటపై తమిళగ వెట్రి కజగం (టివికె) పార్టీ అధినేత విజయ్ వీడియో సందేశం విడుదల చేశారు. ఘటన జరిగిన తర్వాత తొలిసారి విజయ్ తన సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరూర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. నాపై అమితమైన ప్రేమతో ప్రజలు ర్యాలీకి తరలివచ్చారు. త్వరలోనే కరూర్ వెళ్లి బాధితులను పరామర్శిస్తా. మేము ఎలాంటి తప్పు చేయకున్నా మాపై కేసు పెట్టారు. నిజం త్వరలోనే బయటపడుతుంది. ఏం జరిగిందనేది ప్రజలకు వాస్తవాలు తెలుసు. ఇలాంటి పరిస్థితులను ఎప్పుడూ ఎదుర్కోలేదు. నా హృదయం ఆవేదనతో నిండిపోయింది. సిఎం స్టాలిన్ ప్రతీకారం తీర్చుకోవాలని చూస్తున్నారా. స్టాలిన్ కావాలంటే నాపై ప్రతీకారం తీర్చుకోవచ్చు. కానీ, నాపై కోపం.. మా నాయకులపై చూపించవద్దు. కరూర్‌లో ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది. నేను ఎప్పుడూ ఎవరికీ అపకారం తలపెట్టలేదు. మా నాయకులపై కేసులు ఎందుకు పెడుతున్నారు. ర్యాలీ కోసం అన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ఊహించని ఘటన జరిగింది. ఇకపై మరింత బలంగా ప్రజల్లోకి వెళ్తాం అని అన్నారు.

# ఎవరిని మోసం చేయడానికీ ఎన్నికలు

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఎంపి ఈటెల



**హనమకొండ, సెప్టెంబర్ 30:** ఎవరిని మోసం చేయడం కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కోర్టులో చెల్లదని తెలిసికూడా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించి.. గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని ఆయన నివాసంలో భాజపా శ్రేణులతో ఈటల సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బిహార్, మహారాష్ట్రలో రిజర్వేషన్లపై నమోదైన పలు కేసులను సుప్రీం కోర్టు కొట్టివేసిందన్నారు. ఎవరూ కోర్టుకు వెళ్లొద్దని ముగ్గురు మంత్రులు చెబుతున్నారు. కోర్టుకు వెళ్తే అభ్యంతరం ఏంటని నేను ప్రశ్నిస్తున్నా. ఎన్నికల్లో ఓటు కోసం డబ్బులు ఖర్చుపెట్టొద్దని రాష్ట్ర ఎన్నికల కమిషన్ చెబుతోంది. నల్గొండ జిల్లాలోని గిరిజన తండాల్లో బీసీలు లేకున్నా.. రిజర్వేషన్ ప్రకటించారు. మా పార్టీ తరఫున శాసనసభలో, కౌన్సిల్‌లో పూర్తి మద్దతిచ్చాం. అనుభవం లేకపోవడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. మా మీద అనవసరంగా బురద చల్లొద్దని ఈటల అన్నారు.

నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు..




# చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు


- తాజాగా రూ.1420 పెరుగుదల
- లక్షా 61వేలకు చేరిన కిలో వెండి



**హైదరాబాద్,సెప్టెంబర్ 30:** 2025 దసరా, దీపావళి పండుగల వేళ బంగారం కొనుగోలుదారులకు వరుస షాక్‌లు తలుగుతున్నాయి. పండుగ వేళ పసిడి ధరలు భారీగా పరుగులు పెడుతున్నాయి. మొన్నటి వరకు వందల్లో పెరిగిన గోల్డ్ రేట్స్.. ఇప్పుడు వేలల్లో పెరుగుతోంది. వరుసగా రెండో రోజు వెయ్యిగా పైగా పెరిగింది. నిన్న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.1410 పెరగగా.. ఈరోజు రూ.1420 పెరిగింది. అలానే 22 క్యారెట్లపై రూ.1300, రూ.1300 పెరిగింది. దీంతో పసిడి ధర ఆల్‌టైమ్ రికార్డులను నమోదు చేస్తోంది. బులియన్ మార్కెట్‌లో మంగళవారం 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,08,450గా.. 24 క్యారెట్ల ధర రూ.1,18,310గా నమోదైంది. హైదరాబాద్ మార్కెట్‌లో ఇవే ధరలు కొనాగుతున్నాయి. తులం 50 వేలు ఉన్నప్పుడు ఎక్కువ ధర అనుకున్నారు. ఇప్పుడు ఏకంగా లక్ష 20 వేలకు చేరువైంది. ఇంకొన్నిరోజులు గడిస్తే సామాన్య జనాలు బంగారం గురించి మర్చిపోవాలేమో అని అనిపిస్తోంది. బంగారం పెరుగుల ఇలానే ఉంటుందని ఇటీవల నిపుణులు చెప్పారు. మరికొన్ని నెలల్లో రెండు లక్షల రూపాయలకు వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదు. బంగారంతో పాటు వెండి ధర కూడా భారీ స్థాయిలో పెరుగుతోంది. ముఖ్యంగా ఈ 10 రో ఓజుల్లో ఏకంగా 16 వేలు పెరిగింది. ఈ రెండు రోజుల్లో వరుసగా వెయ్యి పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.1,51,000గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ఒక లక్ష 61 వేలుగా నమోదైంది. ధంతేరాస్, దీపావళి సీజన్‌లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా ఉంటాయి. పండుగ సీజన్‌లో బంగారం, వెండి ధరలు ఇంతలా పెరిగిపోతుండటం సామాన్యులను కలవరపరుస్తోంది. ప్రపంచంలో ఆర్థిక పరిస్థితులు, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్య యుద్ధాలు, రూపాయి విలువ, ఫెడ్ వడ్డీ రేట్లు, సెంట్రల్ బ్యాంకు బంగారం రిజర్వులు.. పలు కారణాల వల్ల గోల్డ్ అండ్ సిల్వర్ రేట్స్ ప్రభావితం అవుతాయన్న విషయం తెలిసిందే.

# వరుస షాక్‌లు ఇస్తున్న ట్రంప్

- కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం
- కలప, ఫర్నీచర్‌పై 10శాతం సుంకాల విధింపు




**వాషింగ్టన్, సెప్టెంబర్ 30:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు. ఇటీవల చెప్పినట్టుగానే.. కలప, ఫర్నిచర్‌పై సుంకాల మోత మోగించారు. కలపపై 10 శాతం.. కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 25 శాతం సుంకాలను విధించారు. ఈ సుంకాలు అక్టోబర్ 14 నుంచి అమల్లోకి రానున్నాయి. అమెరికా జాతీయ భద్రత, దేశీయ తయారీని పెంచడంలో భాగంగా ట్రంప్ టారిఫ్‌లను వరుసగా పెంచుతున్నారు. కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ పరికరాలు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్, భారీ ట్రక్కులపై భారీ సుంకాలు విధిస్తానంటూ ఇటీవల డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా కలప, కిచెన్ క్యాబినెట్‌లు, అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై సుంకాలు విధించారు. అమెరికాలో ఫర్నిచర్ తయారు చేయకపోతే.. భారీ స్థాయిలో సుంకాలను విధిస్తామని హెచ్చరించారు. చైనాతో సహా ఇతర దేశాల దిగుమతుల కారణంగా.. ఫర్నిచర్ వ్యాపారానికి కేంద్ర స్థానంగా ఉండే నార్త్ కరోలినా దాని ప్రభావాన్ని కోల్పోయిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి నెలల్లో అమెరికాతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకున్న కొన్ని దేశాలు తాజా సుంకాల నుంచి బయటపడనున్నాయి. జాతీయ భద్రతా ముప్పును ఎదుర్కోవడానికి సుంకాలు విధించడానికి అనుమతించే సెక్షన్ 232 ప్రకారం.. సుంకాలను డొనాల్డ్ ట్రంప్ వర్తింపజేస్తున్నారు. ఉక్కు, అల్యూమినియం, ఆటోమొబైల్స్, రాగి సహా ఇతర దిగుమతులపై రంగాల వారీ సుంకాలను వర్తింపజేయడానికి అనేక సారూప్య దర్యాప్తులను ప్రారంభించింది. సినిమాలపై కూడా ట్రంప్ భారీగా సుంకాలు ప్రకటించారు. అమెరికా వెలుపల నిర్మించే సినిమాలపై ఏకంగా 100 శాతం అదనపు టారిఫ్‌లు విధిస్తానని ఆయన ప్రకటించారు.

# జూబ్లీహిల్స్ ఓటర్ల జాబితా విడుదల

## మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 30:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసం ఎన్నికల కమిషన్ కసరత్తు పూర్తి చేసింది. ఈ మేరకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తుది ఓటర్ల జాబితా విడుదల చేసింది. జాబితాను అధికారి సుదర్శన్ రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో మొత్తం ఓటర్లు 3 లక్షల 99 వేలు ఉన్నట్లు తెలిపారు. జూలై 1న అర్హత తేదీగా తీసుకుని ఓటర్ల జాబితా సవరణ చేసినట్లు పేర్కొన్నారు. సవరణ అనంతరం జాబితాలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలు, 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు, 6,106 మంది యువ ఓటర్లు, 2,613 మంది వృద్ధులు , 1,891 మంది దివ్యాంగులు ఉన్నట్లు స్పష్టం చేశారు. కాగా, 139 కేంద్రాల్లో 409 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఈ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికలను స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ కీలక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు పూర్తి చేసింది. జూబ్లీహిల్స్‌కు జరుగుతోంది ఉపఎన్నిక అయినా.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఈ ఎన్నికపై ఆసక్తి నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ఆశించినన్ని సీట్లు దక్కకపోవడంతో.. ఈ ఉపఎన్నికతో నగరంలో తన ఉనికి చాటుకోవాలని చూస్తోంది. మరోపక్క బీఆర్ఎస్ పార్టీ ఉన్న సీటును కాపాడుకోవాడానికి వ్యూహాలు రచిస్తోంది. అయితే.. తుది జాబితా విడుదల కావడంతో త్వరలోనే ఉప ఎన్నిక జరిగే అవకాశం ఉంది.



# బీహార్ తుది ఓటరు జాబితా విడుదల

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేసిన కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా తుది జాబితాను విడుదల చేసింది. ముసాయిదా జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని దీనిని ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో మరికొన్ని రోజుల్లోనే బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం కనిపిస్తోంది. బిహార్‌లో 22 ఏళ్ల తర్వాత నిర్వహించిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం అనేక వివాదాలకు నెలవుగా మారింది. చివరకు పూర్తి చేసిన ఎన్నికల సంఘం.. ఇందుకు సంబంధించిన ము-ుసాయిదా జాబితాను నెల క్రితం ప్రకటించింది. అభ్యంతరాలు వెల్లడించేందుకు గడువు ముగియడంతో తాజాగా తుది జాబితా విడుదల చేసినట్లు ప్రకటించింది. ఓటర్లు తమ వివరాలను సంబంధిత లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చని బిహార్ సీఈవో సూచించారు.

# ఇమిగ్రేషన్ నిబంధనల అమలు కట్టుదిట్టం

## ఓపిటి ప్రోగ్రామ్ విద్యార్థులు లక్ష్యంగా దాడులు

**వాషింగ్టన్, సెప్టెంబర్ 30:** ట్రంప్ ప్రభుత్వం మరోసారి ఇమిగ్రేషన్ నిబంధనల అమలును కట్టుదిట్టం చేయాలని నిర్ణయించింది. ఈసారి విదేశీ విద్యార్థులను అమెరికా ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంది. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్(ఓపీటీ) ప్రోగ్రామ్ కింద ప్రత్యేకంగా రెండేళ్ల స్టెమ్-ఓపీటీ పొడిగింపులో ఉన్న విదేశీ విద్యార్థుల నివాసాలను ఆకస్మికంగా తనిఖీ చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. అమెరికాలో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు 3.3 లక్షలకు పైగా ఉండగా వీరిలో ఓపీటీలో 97,500 మంది నమోదై ఉన్నారు. ప్రభుత్వ తాజా చర్య భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. అమెరికా సిటిజెన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్(ఐసీఈ)కి చెందిన ఫ్రాడ్ డిటెక్షన్ అండ్ నేషనల్ సెక్యూరిటీ(ఎఫ్‌డీఎన్ఎస్) నుంచి అధికారులు విదేశీ విద్యార్థుల నివాసాలు, హాస్టళ్లను అప్రకటితంగా సందర్శిస్తున్నట్లు ఇమిగ్రేషన్ న్యాయవాదులు, విద్యార్థులు వెల్లడించారు. వీసా నిబంధనలను విదార్థులు పాటిస్తున్నదీ లేనిదీ అధికారులు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థి చదువుతున్న చదువుకు, ఫామ్ ఎ-983 కింద తీసుకున్న శిక్షణ ప్రణాళికకు పొంతన ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయడంతోపాటు వ్యాలిడ్ ఎఫ్-1 స్టేటస్‌ని నిర్వహిస్తున్నదీ లేనిదీ అధికారులు చూస్తున్నారు. ఈ తనిఖీల సందర్భంగా అధికారులు ధ్రువీకరణ పత్రాలతోపాటు కొన్ని కీలక ప్రశ్నలు సంధిస్తున్నారు. ఉద్యోగ విధులేమిటి, అవి విద్యార్థి డిగ్రీకి ఏ విధంగా సంబంధించినవి, పని గంటలు, జీతం, శిక్షణ లక్ష్యాలు, ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్(ఈఏడీ) నిబంధనలు, హాజరు, విద్యార్హతలు వంటి ప్రశ్నలు విద్యార్థులకు అధికారుల నుంచి ఎదురవుతున్నాయి. విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణులు అనేక సూచనలు అందచేస్తున్నారు. ఎ-1983 ఫారమ్‌ని విద్యార్థులు అప్‌డేట్‌గా ఉంచుకోవాలి. ఉద్యోగ లేక చిరునామా మార్పులను యూఎస్‌సీఐఎస్‌కి, డిజిగ్నేటెడ్ స్కూల్ అఫీషియల్(డీఎస్ఓ)కి ఎప్పటికప్పుడు తెలియచేయాలి. ఐడీ, ఆఫర్ లెటర్లు, పే స్లిప్స్, ఉత్తర ప్రత్యుత్తరాలకు సంబంధించిన రికార్డులు భద్రంగా ఉంచుకోవాలి. తనిఖీ అధికారి గురించి తెలుసుకుని ప్రశ్నలకు నిజాయితీగా జవాబులివ్వాల్సి ఉంటుంది.

## సంపాదకీయం



# ఆదివాసీల అస్తిత్వ సమస్య!

రకరకాల పంచాయితీలు.. కులాల కుంపట్లు, మతాల మధ్య చిచ్చులు...వాటి సృష్టికర్తలు రాజకీయ నాయకులు..పాలకులే కావడం గమనించాలి. తమ స్వార్థ రాజకీయం కోసం రాజకీయ నేతలు ఎంతకైనా తెగిస్తారు. పంచాయితీ ఎన్నికల నగరా మోగడం చూశాక..రిజర్వేషన్ల తకరారు తెరపైకి వచ్చింది. బిసిలు లేని చోట బిసి రిజర్వేషన్లు...ఎస్సటీలు లేనిచోట ఎస్సీ రిజర్వేషన్లు...ఎస్టీలు లేనిచోట ఎస్టీ రిజర్వేషన్లు... ఇదంతా కూడా సమాచార లోపంతో చేసినదిగానే భావించాలి. తమవద్ద మచారం సంపూర్ణంగా లేదనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. ఈ క్రమంలో బిసిల కులగణన సక్రమంగా జరిగిందనడానికి అనుమానిం చాల్సిందే. బిసిల్లో ఉన్నత వర్గాలకుకాకుండా అట్టడుగు వర్గాలు, కులాలకు టిక్కెట్లు ఇచ్చి కాంగ్రెస్, ఇతర పార్టీలు తమ చిత్తశుద్ధిని చాటాలి. రాజకీయంగా అందరికీ అధికారం దక్కేలా చేయాలి. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడితే అది భస్మాసుర హస్తంలా తిరగబడుతుంది. ఎందుకంటే రాజకీయ నాయకులు చేస్తున్న పొరపాట్ల వల్ల ఆయా వర్గాలు లేదా కులాలు ఆందోళనకు దిగడం చూస్తున్నాం. తాజాగా ఎస్టీల ఆందోళన ఈ కోవలోకే వస్తుంది. తమ హక్కులకు భంగం వాటిల్లిందని, తమ ఉనికకే ప్రమాదం ఏర్పడిం దని ఇప్పుడు ఎస్టీలు ఆందోళనకు దిగారు. భయాల నేపథ్యంలో ఆదివాసీ తెగలలోని ఉద్యోగులు, నిరుద్యో గులు, విద్యార్థులు, ప్రజానీకం, ఆదివాసీ సంఘాలతో పాటు, అన్ని పార్టీల ఆదివాసీ ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఆయా జిల్లాల్లో ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఇది చూడడానికి స్వల్పంగానే కనిపించినా..అగ్గిరవ్వలాగా ఎక్కడో ఒకచోట తగులబెట్టగలదు. ఎందుకంటే ఆత్మగౌరవానికి దెబ్బతగిలితే దాని పరిణామం తీవ్రంగా ఉంటుంది. డిసెంబర్ 9న ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, నల్లమల ఏజెన్సీ ప్రాంతాలలోని గూడేల నుంచి తొమ్మిది ఆదివాసీ తెగలు 'చలో రాజ్‌భవన్' నిర్వహిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించాలని యోచన చేస్తున్నాయి. లంబాడీలను ఎస్టీ జాబితాల నుంచి తొలగించాలన్నది వారి ప్రధాన డిమాండ్ తమ హక్కులను వారు కాలరాస్తున్నారని, తమ అవకాశాలను కొల్లగొడుతున్నారని వారు ఆందోళనలు చేస్తున్నారు. 1976లో నాటి ఉమ్మడి ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు రాజకీయ లబ్ది కోసం సంచారజాతి కులానికి చెందిన లంబాడా లను ఎస్టీ జాబితాలో చేర్చింది. దీంతో గత యాభై ఏళ్లుగా ఆదివాసులు అన్ని రంగాలలోనూ తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నది వారి ఆందోళనకు కారణంగా ఉంది. ఆ కాలంలో పెద్దగా చదువుకోని, చట్టాలపట్ల అవగాహన లేని ఆదివాసీ రాజకీయ ప్రతినిధుల కారణంగా, ఆర్టికల్ 342 ప్రకారం పార్లమెంటరీ పక్రియలేమీ నిర్వహించకుండా, ఏకపక్షంగా లంబాడా, ఇంకా దానితో సారూప్యత కలిగిన కులాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అప్పటి నుంచీ నాటి హైదరాబాద్ స్టేట్‌లోని 9 ఆదివాసీ తెగలకు చెందాల్సిన 4శాతం రిజర్వేషన్లను గత యాభై ఏళ్ళుగా లంబాడా సామాజిక వర్గాలు యథేచ్ఛగా కొల్లగొడుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఆదివాసులకు న్యాయంగా దక్కాల్సిన భూమి, విద్యా, ఉద్యోగ అవకాశాలను దోచుకోవ డంతో పాటు, అక్రమ రిజర్వేషన్లు గంపగుత్తగా అనుభవించి ఆర్థికంగా, రాజకీయంగా లంబాడాలు బలపడు తున్నారని వీరు ఆందోళనలు చేపట్టారు. గతంలో అనేకమార్లు ఈ ఆందోళనలు సాగాయి. కానీ ఈసారి అవి కొత్త రూపంలో ముందుకు వస్తున్నాయి. ఈనాటి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత వర్గాలకు చెందిన కులాలకు దీటుగా వారు అన్ని డిపార్టుమెంటుల్లోనూ, విశ్వవిద్యాల యాలలోనూ, రాజకీయ పార్టీలలోను తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా అక్రమంగా ఇతర రాష్ట్రాలనుంచి వలస వచ్చిన లంబాడా సామాజిక వర్గాలు తమకు ఉన్న ఓటు బ్యాంకుతో అన్ని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తూ ఆదివాసులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అందుకే చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తెలంగాణ రాష్ట్రం లోని తొమ్మిది తెగలకు చెందిన ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగ సంఘాలు 2017 డిసెంబర్ 9,న లక్షలాదిగా హైదరాబాద్ తరలివచ్చి తమ నిరసన తెలియచేశాయి. యావత్ తెలంగాణ సమాజం మద్దతు పొందాయి. తర్వాత కూడా ఆదివాసీ సంఘాలు ప్రజాసామ్యయుతంగా పలు పోరాటాలు చేస్తూ వచ్చాయి. 2018లో చలో ఢిల్లీ పేరుతో ఆదివాసీ ప్రతినిధి బృందం ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు చేపట్టాయి. భారత రాష్ట్రపతికి విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 2019లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాంలీలా మైదానంలో దాదాపు 9 తెగల ఆదివాసీ ప్రజానీకం లక్ష మందితో నిర్వహించింది. నాటి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు సోయం బాబురావు ఆధ్వర్యంలో ఈ తొమ్మిది తెగల ప్రతినిధులు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా కలిశారు. సుగాలీ, లంబాడా, బంజరాలను భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 342(2) ప్రకారం కలపలేదని అన్ని ఆధారాలను సమర్పించారు. దీని తరువాత కూడా అనేకసార్లు కేంద్ర ప్రభుత్వంలోని హోంశాఖామాత్యులు, గిరిజన సంక్షేమ, న్యాయశాఖ మంత్రులకు నివేదికలు అందజేశారు. అయినా నేటికీ న్యాయం జరగలేదన్నదే వారి ఆరోపణ. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయి. లంబాడాల ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం మైదానప్రాంతాలకు చెందిన వారు మాత్రమే. ఈ క్రమంలో క్రమంగా లంబాడాలు ఆదివాసీ ప్రాంతాల్లో కూడా పాదం మోపుతూ వచ్చారు. ఆదివాసులకు చెందాల్సిన ఏజన్సీ భూములను ఆక్రమించారని తుడుందెబ్బ లాంటి సంస్థ ఆరోపిస్తూ వచ్చింది. ఆదివాసీ సమాజ ఆరాధ్య దైవాలైన ప్రకృతి వనదేవతలు, ఆదివాసీ ఆడబిడ్డలైన సమ్మక్క -సారలమ్మ జాతరలు అసలుసిసలు ఆదవాసీల జీవితంలో పెనవేసు కున్నాయి. తమ ఆచార వ్యవహారాలు, అడవులతో అనుబంధం ప్రత్యేకంగా చెప్పనక్కరలేదని అంటున్నారు. ఇవన్నీ కాదనిమైదాన ప్రాంతానికి చెందిన లంబాడా తెగను ఎస్టీలో చేర్చడం రాజ్యాంగ విరుద్ధంగా పోరాడుతున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు ఆలోచనచేయాలి. రాజకీయనేతలు ఆలోచించాలి. సమస్యను నాన్చకుండా, ఎందుకు ఈ విపరణామం వచ్చిందో గుర్తించాలి.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
1 అక్టోబర్ 2025
కరీంనగర్



# బతుకమ్మ సంబరాలు

## వీధులన్నీ బతుకమ్మ పాటల హోరు

## బతుకమ్మ ఘాట్ వద్ద నిమజ్జనం



**ప్రజానావ, సిరిసిల్ల :** కార్మిక క్షేత్రంలో సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. సిరిసిల్ల పట్టణంలోని వీధులన్నీ బతుకమ్మ ఆట పాటలతో మారుమ్రోగాయి. సిరిసిల్లలో సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బతుకమ్మ ఆటపాటలు ఆడిన మహిళలు సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ వద్ద నిమజ్జనం చేశారు. బతుకమ్మ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలో అన్ని ప్రధాన వీధులన్నీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. బతుకమ్మను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.





# 1621 రోజులుగా పేదలకు అన్నదాన సేవలు




**ప్రజానావ, వేములవాడ:** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1621 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మీగణపతి, రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్క పూటైనా పేదలకు భోజనం అందించ డానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు, పసుల శ్రీనివాస్ సగ్గు రాహుల్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







ప్రజానావ, వేములవాడ: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రి అమ్మవారు నంది హనుమతుడు వాహానంపై గ్రామ సేవ నిర్వహించారు. వేద పండితులు పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారు విహారించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి కలెక్టర్ ఎం. హనుమంతరావు పాల్గొన్నారు.



# జిల్లాలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు

## రెండు, మూడో విడతలో పంచాయతీ ఎన్నికలు ● షెడ్యూల్ విడుదల

**ప్రజానావ, సిరిసిల్ల :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రెండు విడతల్లో, గ్రామపంచాయతీ ఎన్నికలు రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిత ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం ఎంపీటీసీ 123 స్థానాలు ఉండగా, జడ్పీటీసీ 12 స్థానాలు ఉన్నాయని వెల్లడించారు. ఆయా ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డ్ సభ్యుల స్థానాలకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. మొత్తం 260 జీపీలు, 2268 వార్డులు ఉన్నాయని వెల్లడించారు.

### మొదటి విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు

బోయినపల్లి 11 స్థానాలు, 60 పోలింగ్ కేంద్రాలు
చందుర్తి 10 స్థానాలు, 54 పోలింగ్ కేంద్రాలు
రుద్రంగి 5 స్థానాలు, 27 పోలింగ్ కేంద్రాలు
వేములవాడ అర్బన్ 6 స్థానాలు, 36 పోలింగ్ కేంద్రాలు
వేములవాడ రూరల్ 7 స్థానాలు, 40 పోలింగ్ కేంద్రాలు
కోనరావుపేట 12 స్థానాలు, 70 పోలింగ్ కేంద్రాలు
ఇల్లంతకుంట 14 స్థానాలు, 90 పోలింగ్ కేంద్రాలు
**మొత్తం 65 స్థానాలు, 377 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు**

### రెండో విడతలో ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు

తంగళ్ళపల్లి 14 స్థానాలు, 77 పోలింగ్ కేంద్రాలు
ఎల్లారెడ్డిపేట 13 స్థానాలు, 85 పోలింగ్ కేంద్రాలు
వీర్నపల్లి 5 స్థానాలు, 26 పోలింగ్ కేంద్రాలు
ముస్తాబాద్ 13 స్థానాలు, 75 పోలింగ్ కేంద్రాలు
గంభీరావుపేట 13 స్థానాలు, 69 పోలింగ్ కేంద్రాలు
**మొత్తం 58 స్థానాలు, 332 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు**

### రెండో విడతలో నిర్వహించనున్న జీపీ స్థానాలు

గంభీరావుపేట జీపీలు 22, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 202
ముస్తాబాద్ జీపీలు 22, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 202
తంగళ్ళపల్లి జీపీలు 30, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 252
ఇల్లంతకుంట జీపీలు 35, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 294
కొనరావుపేట జీపీలు 28, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 238
**మొత్తం 137 జీపీలు, 1188 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు**

### మూడో విడత లో నిర్వహించనున్న జీపీ స్థానాలు

వేములవాడ అర్బన్ జీపీలు 11, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 104
రుద్రంగి జీపీలు 10, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 86
చందుర్తి జీపీలు 19, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 174
వేములవాడ రూరల్ జీపీలు 17, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 146
బోయినపల్లి జీపీలు 23, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 212
వీర్నపల్లి జీపీలు 17, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 132
ఎల్లారెడ్డిపేట జీపీలు 26, వార్డులు/ పోలింగ్ కేంద్రాలు 226
**మొత్తం 123 జీపీలు, 1080 వార్డులు/ పోలింగ్ కేంద్రాలు**

# ఇనుగుర్తికి పోలీస్‌స్టేషన్‌మంజూరు



**ప్రజానావ, ఇనుగుర్తి :** ఇనుగుర్తి మండల కేంద్రానికి పోలీస్ స్టేషన్ ను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. కేసముద్రం, నెల్లికుదురు మండలాల నుండి మొత్తం 13 గ్రామాలను ఇనుగుర్తి ఠాణా పరిధిలోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. స్థానిక సంస్థల నేపథ్యంలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తన స్వస్థలం ఇనుగుర్తి గ్రామాన్ని మండలంగా సాధించడంలో గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి మెప్పించి ఇనుగుర్తి మండలాన్ని సాధించడంలో తన వంతు కృషి చేసిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర. మండలం ఏర్పడిన తొలినాళ్లలోనే కావలసిన రావలసిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సంబంధిత శాఖలకు లేఖలు రాసిన ఎంపీ. రవిచంద్ర. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి మరియు పలు గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకీ తన ఎంపీ నిధులు కేటాయిస్తూ మండల అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న ఎంపీ రవిచంద్ర.

# కలెక్టర్‌కు రాజన్న ప్రసాదం



**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల సంఘం తరఫున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావుకు స్వామివారి లడ్డు ప్రసాదం, చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్, ఏఈఓ జి.శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు వెల్ది సంతోష్, శ్రీకాంత్ ఆచార్యులు, జూనియర్ అసిస్టెంట్ అజయ్ పాల్గొన్నారు. వారి వెంట ఆలయ ఈవో ఎల్.రమాదేవి ఉన్నారు.

# అల్సర్‌కు కారణమేమిటి.. దీన్ని ఎలా నివారించాలి?



కడుపు లేదా ప్రేగు లోపలి పొరపై గాయం ఉండటాన్ని అల్సర్ అంటారు. ఇది తరచుగా కడుపులో (గ్యాస్ట్రిక్ అల్సర్) లేదా చిన్న ప్రేగులలో (డ్యూడెనల్ అల్సర్) సంభవిస్తుంది. అల్సర్లు అసౌకర్యాన్ని కలిగించడమే కాకుండా, వెంటనే చికిత్స చేయకపోతే, రక్తస్రావం లేదా ఇన్ఫెక్షన్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీయవచ్చు.

కడుపు లేదా ప్రేగులలో ఆమ్లం పెరిగినప్పుడు లేదా వాటి లోపలి పొర బలహీనపడినప్పుడు సాధారణంగా అల్సర్లు సంభవిస్తాయి. హెలికోబాక్టర్ పైలోరీ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అల్సర్లకు అత్యంత సాధారణ కారణం. నొప్పి నివారణ మందుల దీర్ఘకాలిక వినియోగం, ఒత్తిడి, ధూమపానం, మద్యం, అనారోగ్యకరమైన ఆహారం, పేలవమైన జీవనశైలి కూడా అల్సర్లకు దారితీయవచ్చు. జన్యుపరమైన కారకాలు కూడా కొంతమందిలో అల్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయి. ఆమ్లం, కడుపు పొర మధ్య సమతుల్యత చెదిరిపోతే, చిన్న గాయాలు క్రమంగా గాయాలుగా మారతాయి.


**ప్రారంభ లక్షణాలు**

అల్సర్లు తరచుగా తేలికపాటి లక్షణాలతో ప్రారంభమవుతాయి. అత్యంత సాధారణ ప్రారంభ లక్షణాలలో కడుపులో మంట, తిన్న తర్వాత బరువుగా లేదా నొప్పి, ఆకలి లేకపోవడం, వాంతులు లేదా వికారం ఉంటాయి. కొంతమంది తిన్న తర్వాత గ్యాస్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ కూడా అనుభవిస్తారు.

తీవ్రమైన లక్షణాలలో నిరంతర కడుపు నొప్పి, నలుపు లేదా రక్తంతో కూడిన మలం, తరచుగా వాంతులు, బరువు తగ్గడం, బలహీనత ఉంటాయి. ఈ లక్షణాలు సంభవిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. పుండును విస్మరించడం వల్ల కడుపు లేదా ప్రేగులకు చిల్లులు పడటం, అంతర్గత రక్తస్రావం, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయి. సకాలంలో రోగ నిర్ధారణ, చికిత్సతో వీటిని నివారించవచ్చు.

**ఎలా నివారించాలి?**

- నూనె, కారంగా ఉండే ఆహారాన్ని తగ్గించండి.
- ఆరోగ్యకరమైన ఆహారం తినండి. మీకు ఆకలిగా అనిపించినప్పుడు తినండి.
- మద్యం, ధూమపానం, అధిక కెఫిన్ తీసుకోవడం మానుకోండి.
- వైద్యుల సలహా మేరకు మాత్రమే నొప్పి నివారణ మందులను వాడండి.
- ఒత్తిడిని తగ్గించడానికి, యోగా, ధ్యానం లేదా వాకింగ్ చేయండి.
- కడుపు లేదా ప్రేగులలో నిరంతర నొప్పి అనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి.



# గుండెను కాపాడుకుందాం

గుండె నొప్పి ఒకప్పుడు 50 ఏళ్లు పైబడిన వాళ్లకు మాత్రమే వస్తుందని అనుకునేవాళ్లం. కానీ నేడు వయసుతో సంబంధం లేకుండానే చాలామంది గుండె పోటుకు గురవుతున్నారు. మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ గుండె గదులను నిర్బంధించి రక్త ప్రసారాన్ని నిలిపేయడం వల్ల అది గుండెపోటుకు దారితీస్తున్నది. భారతీయుల్లో ఒక ప్రత్యేకమైన కొలెస్ట్రాల్ కలయిక కనిపిస్తుంది. అదే 'అథెరోజెనిక్ డైస్లిపిడెమియా'. చాలామందిలో ట్రైగ్లిజరైడ్స్ ఎక్కువ ఉండి మంచి కొలెస్ట్రాల్ తక్కువ ఉంటుంది. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) ఎక్కువగా ఉంటుంది. దీంతో ధమనులకు ప్రమాదం పొంచి ఉంటుంది. గుండె ఎంత సురక్షితం అని తెలుసుకోవడానికి కేవలం ఎల్‌డీఎల్ స్థాయిని మాత్రమే కాకుండా మొత్తం లిపిడ్ ప్రొఫైల్‌ను పరిగణించాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే గుండె రక్షణ కోసం పలు సూచనలు చేస్తున్నారు. 'గుండె రక్షణకోసం కొలెస్ట్రాల్ నియంత్రణ తప్పనిసరి. అందులో భాగంగా సమతుల్య ఆహారం తీసుకోవాలి. కూరగాయలు, పండ్లు, తృణధాన్యాలు, పప్పులు, నట్స్ ఎక్కువ తీసుకోవాలి. రిఫైన్డ్ కార్బోహైడ్రేట్స్ తగ్గించడం వల్ల గుండె సమస్యలు తగ్గి, కొవ్వులు మెరుగుపడతాయి. బరువు నియంత్రణ కూడా పాటించాలి. 5 నుంచి 10 శాతం వరకు బరువు తగ్గడం వల్ల ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. తద్వారా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. వ్యాయామాన్ని ఔషధంగా భావించి ప్రతిరోజూ శారీరక శ్రమకు కొంత సమయాన్ని కేటాయించాలి. కేవలం ఆహారం, వ్యాయామాలతో మాత్రమే సరిపెట్టుకోకుండా రెగ్యులర్ చెకప్‌లు సైతం చేయించుకోవాలి' అని వైద్యులు చెబుతున్నారు.

# వేరుశెనగలు ఆరోగ్యానికి మంచివని అదే పనిగా తింటున్నారా? బీ కేర్ ఫుల్

చాలా మంది వేరుశెనగ తినడానికి ఇష్టపడతారు. వీటిలో వివిధ పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి, కానీ ప్రయోజనాలను పొందాలంటే వాటిని సరైన టైంలో, సరైన పరిమాణంలో తినడం ముఖ్యం. అంతేకాకుండా, వీటిని ఎక్కువగా తినడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఒక రోజులో ఎన్ని వేరుశెనగలు తినడం మంచిది? వీటిని ఎలా తింటే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చొ ఇప్పుడు తెలుసుకుందాం..



**హెల్త్‌లైన్ ప్రకారం..**

100 గ్రాముల వేరుశెనగలో 567 కేలరీలు

6.5% నీరు
25.8 గ్రాముల ప్రోటీన్
16.1 కార్బోహైడ్రేట్లు
4.7 గ్రాముల చక్కెర
8.5 గ్రాముల ఫైబర్
15.56 గ్రాముల ఒమేగా-6

బయోటిన్, కాపర్, నియాసిన్, ఫోలేట్, మాంగనీస్, విటమిన్ %జు%, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి ఖనిజాలు, పోషకాలు ఉంటాయి.

**20 నుండి 25 వేరుశెనగలు**

మితంగా తీసుకుంటే వేరుశెనగలు ప్రోటీన్‌కు మంచి మూలం అని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఒక రోజులో ఎక్కువ వేరుశెనగలు తినడం వల్ల ఆమ్లత్వం, గ్యాస్, ఉబ్బరం వంటి జీర్ణ సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. కాబట్టి, వీటిని పరిమిత పరిమాణంలో తీసుకోవాలని సూచిస్తున్నారు.

**నానబెట్టి తినాలి**

వేరుశెనగలను నానబెట్టి తింటే మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు. రాత్రిపూట 20 నుండి 25 వేరుశెనగలను నీటిలో నానబెట్టి, మరుసటి రోజు ఉదయం తినాలని చెబుతున్నారు. వేరుశెనగలు ప్రోటీన్, కాల్షియంకు మంచి మూలం. అందువల్ల, అవి ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. మీరు చిన్న పిల్లలకు బెల్లం, వేరుశెనగ టిక్కీలు ఇవ్వవచ్చు. అయితే, వేరుశెనగలను మితంగా తినాలని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. కొంతమందికి ఇవి అలర్జీ ఉండవచ్చు. అలాంటి వారు వైద్యుడిని సంప్రదించి వీటిని తీసుకోవడం ఉత్తమం.



# మాటిమాటికీ మంచిదికాదు!

పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు.. ఏవైతేనేం చాలామంది రెగ్యులర్‌గా తలనొప్పితో బాధపడుతుంటారు. దీర్ఘకాలంలో ఇది 'మైగ్రేన్'గా రూపుదాలుస్తున్నది. నొప్పి నుంచి ఉపశమనం కోసం రోజుకో ట్యాబ్లెట్ మింగాల్సి వస్తున్నది. అయితే, ఇలా తలనొప్పి వచ్చిన ప్రతిసారీ మాత్రలు వేసుకోవడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. చిన్నిచిన్న ఇంటి చిట్కాలు పాటించడం ద్వారా.. తలనొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చని చెబుతున్నారు.

- ఒక గ్లాసు నిమ్మరసంలో అర అంగుళం అల్లం ముక్కను దంచి వేసుకొని తాగితే.. తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.
- తలనొప్పి వేధిస్తుంటే.. నువ్వులు, కర్పూరం నూనెను నెత్తికి పట్టించి.. మర్దనా చేసుకోవాలి. నొప్పి క్రమంగా తగ్గుముఖం పడుతుంది.
- లావెండర్ నూనెతో తలకు మసాజ్ చేసుకోవడం వల్ల తలనొప్పిని తగ్గించుకోవచ్చు. ఈ నూనె వాసన చూసినా.. మంచి ఫలితం ఉంటుంది.
- మైగ్రేన్ రావడానికి డీహైడ్రేషన్ కూడా ఒక కారణమే! తలనొప్పి ఎక్కువగా ఉన్నప్పుడు నీరు తాగడం వల్ల ఉపశమనం లభిస్తుంది.
- ఉదయాన్నే ఖాళీ కడుపుతో.. రెండు టీస్పూన్ల దాల్చిన చెక్క నీరు తాగితే.. మంచి ఫలితం కనిపిస్తుంది.
- అల్లం టీ తాగినా.. అల్లం ముక్క నమిలినా.. మైగ్రేన్ బాధ తగ్గుతుంది.
- ఒకవేళ మీ తలనొప్పికి కారణం మెగ్నీషియం లోపమేమో పరీక్ష చేయించుకోండి. అదే కారణమైతే.. మెగ్నీషియం అధికంగా లభించే పదార్థాలను
- ఆహారంలో భాగం చేసుకోండి.

# బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్

పోషకాలతో కూడిన బ్రేక్‌ఫాస్ట్ చేస్తే అనారోగ్య సమస్యలు దరి చేరవని చెబుతున్నారు ఆహార నిపుణులు. బ్రేక్‌ఫాస్ట్‌లో ఎలాంటి ఆహారం తింటే మేలు కలుగుతుంది, ఏం తింటే నష్టం వాటిల్లుతుందో తెలుసుకుంటే.. రోగాలను రాకుండా అడ్డుకోవచ్చు. ప్రతిరోజూ పొద్దున తినే అల్పాహారాల్లో అధిక పోషకాలు, ప్రొటీన్, ప్రోబయోటిక్‌గా పనిచేసే లక్షణం కలిగి పేగుల ఆరోగ్యానికి మేలు చేసే బ్రేక్ ఫాస్ట్‌లు ఇవి.

- గ్రీక్ యోగర్ట్, బెర్రీలతో కలిపి చేసిన వంటకాలు
- కూరగాయలు, గుడ్డుతో తయారు చేసిన పదార్థాలు.
- ఓట్స్, చియా, అవిసె గింజలతో తయారు చేసినవి.
- మజ్జిగ, పాలకూర, బెర్రీలతో చేసినవి.
- మొలకెత్తిన ధాన్యం పిండితో చేసిన బ్రెడ్‌ని పల్లీ పేస్ట్‌తో కాల్చినవి.
- పొట్టు తీసిన ఓట్స్‌లో అరటి గానీ, ఖర్జూర గానీ వేసి చేసే తేలికపాటి పదార్థాలు.
- ముడి గోధుమలతో తయారు చేసిన బ్రెడ్.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం 1 అక్టోబర్ 2025 కరీంనగర్ 7

# వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ ఆడే భారత తుది జట్టు ప్రకటన



ఆసియా కప్ 2025లో విజేతగా నిలిచిన టీమిండియా 4 రోజుల వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ ఆడనుంది. సొంతగడ్డపై వెస్టిండీస్‌తో జరిగే రెండు టెస్ట్‌ల సిరీస్‌లో బరిలోకి దిగనుంది. అక్టోబర్ 2( గురువారం) దసరా రోజున అహ్మదాబాద్ వేదికగా తొలి టెస్ట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ కోసం 15 మంది సభ్యులతో కూడిన జట్టును భారత సెలెక్షన్ కమిటీ ప్రకటించింది. ఇంగ్లండ్ పర్యటనలో ఆడిన కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, ఆకాష్ దీప్, రిషభ్ పంత్‌లపై వేటు పడింది. గాయాల కారణంగా రిషభ్ పంత్, ఆకాస్ దీప్ ఈ సిరీస్‌లకు దూరంగా కాగా.. పేలవ ప్రదర్శనతో కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్ చోటు కోల్పోయారు. భారత్-ఏ తరపున అద్భుత ప్రదర్శన కనబర్చిన ఆర్సీబీ బ్యాటర్ దేవదత్ పడిక్కల్, స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, బ్యాకప్ వికెట్ కీపర్గా నారయణ్ జగదీషన్ ఈ టెస్ట్ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఇంగ్లండ్ గడ్డపై నిరాశపర్చిన సాయి సుదర్శన్ తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. టెస్ట్ క్రికెట్‌కు స్వల్ప విరామం ప్రకటించడంతో శ్రేయస్ అయ్యర్ అవకాశాన్ని అందుకోలేకపోయాడు. గాయం కారణంగా సర్ఫరాజ్ ఖాన్ కూడా భారత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వలేకపోయాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు కీలకం. ఈ క్రమంలోనే టీమిండియా కాంబినేషన్ ఎలా ఉండబోతుందనేది చర్చనీయాంశంగా మారింది. ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ బరిలోకి దిగనుండగా.. మూడో స్థానంలో సాయి సుదర్శన్ ఆడనున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేయనుండగా.. ఐదో స్థానంలో దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డిలో ఒకరికి చోటు దక్కనుంది. బౌలింగ్ ఆప్షన్ కావాలనుకుంటే నితీష్‌కు చోటు దక్కుతుంది. లేదంటే దేవదత్ పడిక్కల్ బరిలోకి దిగుతాడు. వికెట్ కీపర్‌గా ధ్రువ్ జురెల్ బరిలోకి దిగనుండగా.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆడనున్నారు. అయితే సుందర్‌కు లోకల్ బాయ్ అక్షర్ పటేల్ నుంచి పోటీ ఎదురవ్వనుంది. అహ్మదాబాద్ అతని హెూమ్ గ్రౌండ్. ఈ కోణంలో ఆలోచిస్తే అతనికే అవకాశం దక్కుతుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ ఆడనుండగా.. పేసర్లుగా మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా బరిలోకి దిగుతారు. భారత పిచ్‌లు సహజంగానే స్పిన్‌కు అనుకూలిస్తాయి. కాబట్టి టీమిండియ ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగనుంది.

**వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌కు భారత తుది జట్టు(అంచనా)**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్/నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్/అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా

**వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు**

యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్(కెప్టెన్), దేవదత్ పడిక్కల్, నితీష్ కుమార్ రెడ్డి, ధ్రువ్ జురెల్(కీపర్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్,అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, నారయణ్ జగదీషన్, ప్రసిధ్ కృష్ణ



# పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారు

## తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు

ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై యుద్ధం చేసి.. భారత జట్టుకు ట్రోఫీ అందించిన తెలంగాణ పోరడు.. క్రికెటర్ తిలక్ వర్మ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆసియా కప్ ఫైన్ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు స్లెడ్జింగ్‌కు పాల్పడ్డారని తెలిపారు. ఆట సమయంలో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని.. అయినా కూడా వాటిని పట్టించుకోకుండా తాను బ్యాట్‌తో సమాధానం చెప్పినట్లు తిలక్ వర్మ వివరించారు.ఆసియా కప్ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం దుబాయి నుంచి హైదరాబాద్ వచ్చిన తిలక్ వర్మ మంగళవారం తన కోచింగ్ సెంటర్‌ను సందర్శించాడు. హైదరాబాద్‌లోని చందానగర్‌లో ఉన్న లేగాల స్పోర్ట్స్ అకాడమీకి చేరుకుని సందడి చేశారు. ఈ సందర్భంగా తన కోచ్ సలీమ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలోనే అక్కడ శిక్షణ పొందుతున్న భావి క్రికెటర్లతో తిలక్ వర్మ మాట్లాడాడు. అనంతరం మీడియా సమావేశంలో క్రికెటర్ తిలక్ వర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతోనే ఆడా. భారత్‌ను గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకుని పాకిస్థాన్‌పై ఆడా. మ్యాచ్‌ను గెలిపించి తీరాలనే పట్టుదలతో ఆడా' అని తిలక్ వర్మ తెలిపాడు. విరాట్ కోహ్లీ నాకు ఎంతో స్ఫూర్తినిచ్చారని.. కోహ్లీతో తనను పోల్చడం గర్వంగా అనిపిస్తోందని ప్రకటించాడు. భారత జట్టులో అద్భుతమైన బౌలర్లు ఉన్నారని.. ఆసియాకప్ ఫైనల్‌లో గెలవడం ఆనందంగా ఉందని చెప్పాడు. తన కళ్ల ముందు దేశమే కనిపించిందని తెలిపాడు.'ప్రతి మ్యాచ్‌లో వ్యూహాలు మార్చుకుంటూ గెలుపు కోసం కృషి చేశాం. అందరం సమష్టిగా కష్టపడ్డాం. చాలా ఒత్తిడిలోనే నేను బ్యాటింగ్ చేశా. దేశాన్ని గెలిపించాలన్న లక్ష్యంతోనే ఆడాను' అని హైదరాబాద్ క్రికెటర్ తిలక్ వర్మ వివరించారు. పాకిస్థాన్ క్రికెటర్లు మ్యాచ్ సందర్భంగా స్లెడ్జింగ్‌కు పాల్పడ్డా కూడా.. ఉద్రేకానికి.. కోపానికి గురికాకుండా వారికి బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చినట్లు తిలక్ వర్మ వెల్లడించారు.

## రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే
# టీమిండియా విజయం

## టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్



పాకిస్థాన్ పేసర్ హరిస్ రౌఫ్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సెటైర్లు పేల్చాడు. తిలక్ వర్మ, భారత జట్టు అద్భుత ప్రదర్శన కంటే హరిస్ రౌఫ్ చెత్త బౌలింగ్ కారణంగానే టీమిండియా విజయం సాధించిందని విమర్శలు గుప్పించాడు. ఇందుకు హరిస్ రౌఫ్‌కు అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా కృతజ్ఞతలు కూడా చెప్పాడు.ఈ మ్యాచ్‌లో 3.4 ఓవర్లు వేసిన హరిస్ రౌఫ్ 50 పరుగులు సమర్పించుకున్నాడు. మిగతా బౌలర్లంతా కలిసి 100 పరుగులిస్తే అతనొక్కడే 50 పరుగులు ఇచ్చుకోవడం పాకిస్థాన్ విజయవకాశాలను దెబ్బతీసింది. ఈ మ్యాచ్‌పై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. తిలక్ వర్మతో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్‌లపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'తిలక్ వర్మ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కఠిన సమయంలో తీవ్ర ఒత్తిడిని తట్టుకొని అతను చక్కగా రాణించాడు.మేం చాలా తేలిగ్గా మ్యాచ్ గెలిచాం. ఇందుకు హరిస్ రౌఫ్‌కు థ్యాంక్స్ చెప్పాలి. తిలక్ వర్మ స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. స్వీప్ షాట్స్ బాగా ఆడాడు. బంతిని గాల్లోకి లేపకుండా నేల మీదుగానే కొట్టి పరుగులు రాబట్టాడు. పిచ్‌కు తగ్గట్లుగా చాలా తెలివిగా బ్యాటింగ్ చేశాడు. ముఖ్యంగా అతని షాట్ల ఎంపిక అద్భుతం. హరిస్ రౌఫ్ వేసిన ఆఖరి ఓవర్‌లో తిలక్ వర్మ కొట్టిన సిక్స్ అంత తేలిక కాదు. ఆ షాట్ ఆడటం చాలా కష్టం. స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. వారి వల్లే భారత్ ఈ మ్యాచ్‌పై పట్టు సాధించింది. ఫర్హాన్, ఫకార్ జమాన్ పాకిస్థాన్‌కు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. అయితే ఆ తర్వాతి బ్యాటర్లు దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయారు. పాకిస్థాన్, శ్రీలంక జట్లకు ఉన్న తేడా ఇదే. శ్రీలంక బ్యాటర్లు భారత స్పిన్నర్లను అద్భుతంగా ఎదుర్కొన్నారు. పాక్ బ్యాటర్లతో పోల్చితే వారి షాట్ల ఎంపిక కూడా బాగుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

# గాయం నుంచి కోలుకోని పాండ్యా

## ఆసీస్ పర్యటనకు అనుమానమే..!?

వచ్చే నెలలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన ప్రారంభమవుతుంది. ఈ వైట్-బాల్ క్రికెట్ సిరీస్‌లో హార్దిక్ పాండ్యా భారత జట్టుకు కీలకమైన ఆస్తిగా ఉండేవాడు. అయితే, ఇప్పుడు అతను భారత జట్టు నుంచి తప్పుకుంటున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అతను లేకుండానే టీమిండియా ఆస్ట్రేలియాకు వెళ్లాల్సి ఉంటుంది. భారత ఆల్ రౌండర్ తన గాయం నుంచి కోలుకోలేదని, ఈ క్రమంలోనే 2025 ఆసియా కప్ ఫైనల్‌లో ఆడకుండా డగౌట్‌లో ఉన్న సంగతి తెలిసిందే.శ్రీలంకతో జరిగిన చివరి సూపర్ ఫోర్ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా గాయం గురించి వార్తలు వచ్చాయి. అతనికి ఎడమ క్వాడ్రిసెప్స్ గాయం, తొడ కండరాల గాయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఆసియా కప్ సందర్భంగా వ్యాఖ్యాతగా పనిచేస్తున్న రవిశాస్త్రి పాండ్యా గాయం గురించి సమాచారం అందించాడు.వైట్-బాల్ సిరీస్ కోసం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటన అక్టోబర్ 19న ప్రారంభమై నవంబర్ 8న ముగుస్తుంది. బీసీసీఐ వర్గాల సమాచారం ప్రకారం, పాండ్యా ప్రస్తుత గాయం కోలుకోవడానికి నాలుగు వారాల సమయం పట్టవచ్చు.అంటే, దీని అర్థం అతను మొదట్లో టీం ఇండియాతో పర్యటనకు వెళ్లకపోయినా, చివరికి కొన్ని టీ20 మ్యాచ్‌లకు అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అయితే, బీసీసీఐ వైద్య బృందం పరీక్ష తర్వాతే ఈ విషయంపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. అక్టోబర్ 19, అక్టోబర్ 23, అక్టోబర్ 25 తేదీల్లో జరిగే ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు మొదట వన్డే సిరీస్ ఆడనుంది. మూడు వన్డేల తర్వాత, ఐదు మ్యాచ్‌ల టీ20ఐ సిరీస్ అక్టోబర్ 29న ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌లు నవంబర్ 8 వరకు జరుగుతాయి. అక్టోబర్ 29న జరిగే మొదటి టీ20 తర్వాత, భారత్, ఆస్ట్రేలియా మధ్య అక్టోబర్ 31న రెండో టీ20, నవంబర్ 2న మూడో టీ20, నవంబర్ 6న నాలుగో టీ20, నవంబర్ 8న ఐదో టీ20 జరుగుతాయి. వన్డే మ్యాచ్‌లు పెర్త్, అడిలైడ్, సిడ్నీలలో జరుగుతాయి. టీ20ఐ మ్యాచ్‌లు కాన్‌బెర్రా, మెల్‌బోర్న్, హెూబర్ట్, గోల్డ్, బ్రిస్బేన్‌లలో జరుగుతాయి.





# అమ్మకానికి ఆర్సీబీ ఫ్రాంచైజీ?

ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ ఒకటి. ఆర్సీబీ జట్టుకు కోట్లలో అభిమానులు ఉన్నారు. ఐపీఎల్?లో సుదీర్ఘ నిరీక్షణకు తెర దించతూ, ఆ ఏడాదే ఆర్సీబీ టోర్నీలో ఛాంపియన్?గా నిలిచింది. యంగ్ కెప్టెన్ రజత్ పాటిదార్ నాయకత్వంలో ట్రోఫీని ముద్దాడింది.అయితే గెలుపు సంబరం ఆర్సీబీకి ఎన్నో రోజులో నిలువలేదు. జూన్ 4 విక్టరీ సెలబ్రేషన్స్? సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట జరిగి 11 మంది మృతిచెందారు. ఇది క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. దీంతో ఇది వివాదస్పదమైంది. ఈ నేపథ్యంలో తాజాగా ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ కుమార్ మోదీ ట్వీట్ సంచనలం సృష్టిస్తోంది. ఆర్సీబీ జట్టు అమ్మకానికి ఉందని అర్థం వచ్చేలా ఆయన ట్వీట్ చేశారు.'ఐపీఎల్ ఫ్రాంచైజీల్లో ఒకటైన ఆర్సీబీని అమ్ముతున్నారని గతంలోనే ఎన్నో వార్తలు వచ్చాయి. కానీ వాటిని మేనేజ్?మెంట్ కొట్టిపారేసింది. కానీ ఇప్పుడు జట్టను విక్రయించాలని మేనేజ్?మెంట్ డిసైడ్ అయిపోయింది. దానికి కావాల్సిన డాక్యుమెంట్ల ప్రక్రియ కూడా పూర్తి అయ్యింది. గతసీజన్?లో ఛాంపియన్?గా నిలవడం, భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండడం ఇలా అన్ని విభాగాల్లో ఆర్సీబీ చాలా బలంగా ఉంది. అందుకే గ్లోబల్ లెవెల్?లో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ఇంతకంటే మంచి అవకాశం ఉండదు"ఎవరైతే ఈ ఫ్రాంచైజీ దక్కించుకుంటారో వారికి గుడ్ లక్. ఈ జట్టు వ్యాల్యువేషన్ రికార్డ్ స్థాయిలో ఉంటుందని పక్కా నమ్మకంగా ఉంది. ఐపీఎల్ టోర్నీ గ్లోబల్ లెవెల్?లో ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో దీని విలువే చెబుతుంది. ఇప్పుడు ఆర్సీబీ నిర్ణయించే ధర ఐపీఎల్?లో అన్ని జట్లకు ఒక కొత్త బెంచ్?మార్క్ క్రియేట్ చేస్తుంది. ఫ్రాంచైజీని దక్కించుకోవడంలో సిటిబ్యాంక్ ఆసక్తి చూపిస్తుందని నేను అనుకుంటున్నాను. అందరికి గుడ్ లక్' అని లలిత్ మోదీ సుదీర్ఘంగా రాసుకొచ్చారు.ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది నిజమా అని నెటిజన్లు, ఫ్యాన్స్ కన్?ఫ్యూజన్?లో చిక్కుకుపోయింది. అయితే దీనిపై ఆర్సీబీ ఫ్రాంచైజీ నుంచి ఎలాంటి స్పందన కానీ, అధికారిక ప్రకటనగానీ రాలేదు. ఒకవేళ లలిత్ మోదీ పోస్ట్ నిజమైతే వచ్చే సీజన్?లోపు ఆర్సీబీ ఓనర్లు మారడం పక్కా! చూడాలి మరి.కాగా, ఆర్సీబీ ప్రస్తుత విలువ భారీగానే ఉంటుంది. ఐపీఎల్?లో అత్యంత విలువైన ఫ్రాంచైజీల్లో ఆర్సీబీ ఒకటి. 2025 సీజన్?లో ఛాంపియన్?గా నిలవడంతో విలువ మరింత పెరిగింది. ఈ ఏడాది జులై నాటికి ఆర్సీబీ ఫ్రాంచైజీ విలువ సుమారు రూ. 2300 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అంతకుముందు రూ.1946 కోట్లు ఉండేదని జాతీయ మీడియా తమ కథనాల్లో వెల్లడించింది.



# వైభవ్ సూర్యవంశీ బీభత్సమైన ప్రదర్శన

వైభవ్ సూర్యవంశీ స్ట్రాంగ్ ఎటాక్ తర్వాత ఆస్ట్రేలియా మళ్ళీ కన్నీళ్లు పెట్టుకుంటుంది. సరిగ్గా ఒక సంవత్సరం తర్వాత, ఒక భారీ అవకాశం వచ్చింది. అదే జట్టు, అదే ఫార్మాట్, అదే తేదీ. కాబట్టి, అక్టోబర్ 1, 2024న చేసినట్లుగానే వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన సెంచరీ సాధిస్తాడా? అతను మరోసారి కొత్త ప్రపంచ రికార్డును సృష్టిస్తాడా? ఏడాది క్రితం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మల్టీ-డే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ బ్రిస్బేన్‌లో కూడా మెరుస్తాడా? లేదా అనేది చూడాలి. ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి, ముందుగా, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం క్రితం అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియన్ అండర్-19 జట్టుపై ఏమి చేశాడో తెలుసుకుందాం. ఆ మ్యాచ్ వైభవ్ సూర్యవంశీకి చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే, ఇది అండర్-19 మల్టీ-డే ఫార్మాట్‌లో అతని అరంగేట్రం. కానీ, వైభవ్ తన అరంగేట్రంలో భారీ ప్రభావాన్ని చూపించి ఆశ్చర్యపరిచాడు. చెన్నై మైదానంలో ఆస్ట్రేలియన్ బౌలర్లను ఓడించి, అతను కేవలం 58 బంతుల్లో 14 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 18 సిక్సర్లు, ఫోర్లతో అద్భుతమైన సెంచరీని సాధించాడు. అక్టోబర్ 1, 2024న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 62 బంతుల్లో 104 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌తో అతను ప్రపంచ రికార్డును కూడా సృష్టించాడు. అంతర్జాతీయ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో సెంచరీ చేసిన ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు.ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, వైభవ్ సూర్యవంశీ ఒక సంవత్సరం తర్వాత, అక్టోబర్ 1, 2025న ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో జరిగే యూత్ టెస్ట్ మ్యాచ్‌లో ఏమి చేస్తాడు? అతను ఏ రికార్డును సృష్టిస్తాడు? ఒకే తేడా ఏమిటంటే, ఈసారి ఆస్ట్రేలియాపై గడ్డపై ఆడనున్నాడు. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 3 వరకు బ్రిస్బేన్‌లో భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా అండర్-19 జట్ల మధ్య మొట్టమొదటి మల్టీ-డే మ్యాచ్ జరుగుతోంది. మ్యాచ్ మొదటి రోజున, ఆస్ట్రేలియా ముందుగా బ్యాటింగ్ చేసి 243 పరుగులు చేసింది. దీంతో, మొదటి రోజు ఆట ముగిసింది. ఇప్పుడు, అక్టోబర్ 1, 2025న, భారత అండర్-19 జట్టు తమ మొదటి ఇన్నింగ్స్ కోసం మైదానంలోకి అడుగుపెట్టినప్పుడు, అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపై ఉంటుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# దీపిక పదుకొనేను వెంటాడుతున్న 8 గంటలు!

భారతదేశంలో బిగ్గెస్ట్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ సరసన అవకాశం కోసం ఎదురు చూడని కథానాయిక లేదు. అలాంటి అగ్ర కథానాయకుడితో బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటించే అవకాశాలు వచ్చినా దీపిక పదుకొనే వాటిని తన అవివేకంతో కాలదన్నుకుందని విమర్శలొస్తున్నాయి. ఎనిమిది గంటల పనిదినం కుదరదు.. బిడ్డ తల్లికి 6 గంటలు మాత్రమే అనుకూలం! అని కండీషన్ పెట్టడంతో ప్రభాస్ తో స్పిరిట్, కల్కి 2898 ఏడి సినిమాల నుంచి అవకాశాల్ని కోల్పోయింది. రెండు పెద్ద సినిమాల నుంచి తొలగించగానే దీపిక పదుకొనే గురించి అన్ని సినీపరిశ్రమల్లో విస్తృతంగా చర్చ సాగింది.

ఇప్పుడు ఈ ఎఫెక్ట్ హిందీ చిత్రసీమలోను పని చేస్తోందని గుసగుస వినిపిస్తోంది. ముఖ్యంగా బాలీవుడ్ అగ్ర దర్శకురాలు, ప్రముఖ కొరియోగ్రాఫర్ ఫరాఖాన్ తో దీపిక పదుకొనేకు చెడిందని గుసగుస వినిపిస్తోంది. దీపికా పదుకొనే, ఫరా ఖాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో బాలీవుడ్ లో పెద్ద చర్చగా మారింది. ఫరా దర్శకత్వం వహించిన ఓం శాంతి ఓం చిత్రంతో దీపిక పరిచయమైంది. ఆ తర్వాత హ్యాపీ న్యూ ఇయర్ సహా పలు చిత్రాలకు ఈ ఇద్దరూ కలిసి పని చేసారు. సంవత్సరాలుగా ఇద్దరి మధ్యా మంచి సంబంధాలున్నాయి. కానీ ఇప్పుడు ఎనిమిది గంటల పనిదినం ఆ ఇద్దరి మధ్యా చిచ్చు పెట్టిందని గుసగుస వినిపిస్తోంది. ముఖ్యంగా దీపిక 8 గంటల పనిదిన డిమాండ్లపై ఫరా ఇటీవల చేసిన కామెంట్ తర్వాత ఇద్దరి మధ్యా చెడిందని ఊహాగానాలు సాగుతున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ అన్‌ఫాలో వెనుక ఉన్న అసలైన కారణమేమిటో ఇప్పుడు అభిమానులు ఆరాలు తీస్తున్నారు. ఆసక్తికరంగా ఫరా ఖాన్ ఇప్పుడు రణ్‌వీర్ సింగ్‌ను అన్‌ఫాలో చేసింది. అయితే రణ్ వీర్ మాత్రం ఫరాను అనుసరిస్తూనే ఉన్నారు.

ఫరా ఇటీవల ఒక వ్లాగ్‌లో రాధికా మదన్‌తో మాట్లాడుతూ.. ఎనిమిది గంటల పనిదినం ప్రస్థావన తెచ్చారు. %--%నీకు 8 గంటల షిఫ్ట్ లేదు, నేను ఊహిస్తున్నాను?%--% అని ఫరా రాధికనుద్దేశించి వ్యాఖ్యానించింది. రాధిక మాట్లాడుతూ %--%56 గంటలు నాన్ స్టాప్ లేదా 48 గంటలు నాన్-స్టాప్ గా పని చేస్తున్నాను%--% అని బదులిచ్చింది, దానికి ఫరా తాను 8 గంటల పని షిఫ్ట్‌కు మద్దతు ఇవ్వనని సరదాగా వ్యాఖ్యానించింది. దానికి ప్రతిస్పందనగా బంగారం ఇలా తయారవుతుంది! అని రాధిక చమత్కరించింది.



# సన్నీ సంస్కారీకి తులసికి కాంతారా పోటీ కాదు

ఈ దసరాకు ప్రేక్షకులను అలరించేందుకు ఇండస్ట్రీ సిద్ధమైంది. అక్టోబర్ 2న రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' , 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' రెండూ విడుదల కానున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద పోటీ నెలకొననుంది.'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'లో ప్రధానపాత్రలో నటించిన జాన్వీ కపూర్, టీమ్ సభ్యులు వివరణ ఇచ్చారు. ఈ పోటీ గురించి జాన్వీ మాట్లాడుతూ.. ఈ రెండు భిన్నమైన కథాంశాలతో తెరకెక్కాయి. ఈరెండింటి మధ్య పోటీని చూడడమంటే.. ఓపెన్‌హైమర్, బార్బీలను పోల్చడమే. 'కాంతార' భారీ బ్జడెట్‌లో రూపొందింది. మా చిత్రం ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఇవి ఒకే తరహా చిత్రాలు కాదు.. వీటి మధ్య ఎలాంటి పోటీ ఉండదని అన్నారు. ఇక వరుణ్ ధావన్ కూడా ఈ విషయం గురించి ప్రస్తావించారు. ఇప్పటికే మా సినిమాను చాలాసార్లు వాయిదా వేశాం. టీమ్ అందరం దీని కోసం కష్టపడ్డాం. కనీసం కొన్ని వారాల పాటు ఇది ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటుందని మాకు నమ్మకం ఉంది. ఇప్పుడు కుదరకపోతే మేం దీన్ని దీపావళికి విడుదల చేయాలి. ఆ సమయంలోనూ పెద్ద సినిమాలు ఉంటాయి. అందుకే గాంధీ జయంతి, దసరా సందర్భంగా విడుదల చేస్తున్నాం. ఈ విడుదల తేదీ విషయంలో నటీనటుల ప్రమేయం ఏమీ ఉండదు. ఇది నిర్మాణ సంస్థ తీసుకున్న నిర్ణయం. గతంలో ఒకే తేదీకి రెండు సినిమాలు విడుదలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అలానే ఈ రెండూ కూడా ఆదరణ సొంతం చేసుకుంటాయని అన్నారు. జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ ప్రధానపాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహించారు. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో ఇది రూపొందింది.





# బెట్టింగ్ యాప్‌ల కేసు

## ఈడీ విచారణకు ఊర్వశి రౌతేలా హాజరు

సినీనటి ఊర్వశి రౌతేలా ఈడీ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన వ్యవహారంలో విచారణకు హాజరుకావాలని ఈనెల 15న ఆమెకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనేపథ్యంలో ఆమె మంగళవారం దిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం, వాటితో ఆమెకు ఉన్న సంబంధం, తీసుకున్న పేమెంట్స్ తదితర అంశాల గురించి అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ సినీ ప్రముఖులను, క్రికెటర్లను విచారించిన సంగతి తెలిసిందే. మంచు లక్ష్మి, సురేశ్ రైనా, రానా, సోనూసూద్ ఇటీవల ఈ కేసులో విచారణకు హాజరయ్యారు.

# ది రాజాసాబ్ పై పెరుగుతున్న అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజాసాబ్ రోజురోజుకూ అంచనాలు పెంచేస్తోంది. ఈ సినిమా రిలీజ్ డేట్ ను ముందు డిసెంబర్ 5 అనుకున్నారు. కానీ ఆ డేట్ నుంచి వాయిదా వేశారు. జనవరి 9న రిలీజ్ చేస్తామని ఆ మధ్య ఓ ఈవెంట్ లో నిర్మాత విశ్వప్రసాద్ ప్రకటించారు. తాజాగా రిలీజ్ అయిన ట్రైలర్ లో కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. ట్రైలర్ లో రెండు పాత్రలు కనిపించాయి. యంగ్ ఏజ్ ప్రభాస్ లుక్ అదిరిపోయింది. కాగా ఓల్డేజ్ పాత్ర వైబ్ మామూలుగా లేదు. నేను రాక్షసున్ని అంటూ చివర్లో చెప్పిన డైలాగ్ ఆ పాత్రను ఎలివేట్ చేస్తోంది. టీజర్ వచ్చినప్పుడు ఓల్డేజ్ పాత్ర గురించి ఏం చూపించలేదు. కేవలం సంజయ్ దత్ పాత్రను విలన్ గా చూపించే ప్రయత్నం చేశారు. అయితే ట్రైలర్ లో ప్రభాస్ ఓల్డేజ్ పాత్రను హైలెట్ చేశారు. దీంతో అసలు సంజయ్ దత్ కాకుండా ప్రభాస్ ఓల్డేజ్ పాత్రనే పవర్ ఫుల్ విలన్ గా కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి సంజయ్ దత్ పాత్ర కంటే ప్రభాస్ ఓల్డేజ్ పాత్రలోనే చాలా ట్విస్ట్ ఉంటుందని తెలుస్తోంది. ముందు నెగెటివ్ రోల్ లో కనిపించిన తర్వాత.. మంచోడిగా మారిపోయి సంజయ్ దత్ పాత్రను ఎలా అంతం చేస్తాడనేది ఇందులో చూపించబోతున్నట్టు సమాచారం. మరి సినిమా రిలీజ్ అయ్యాక దానిపై క్లారిటీ వస్తుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
1 అక్టోబర్ 2025


# అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల కీ తగిన పారితోషికం కల్పించాలి

- అంగన్‌వాడీ, ఆశా వర్కర్ల సమస్యలపై స్పందించిన కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ
- తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రశ్నకి సమాధానం



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అలాగే సెర్ఫ్, మెప్మా పథకాలలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్స్ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారికి పనికి తగిన పారితోషికం కల్పించాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ఫిబవరిలో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో జీరో అవర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వీరు తీవ్ర అసమానతలకు గురవుతున్నారని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాధవ్ సమాధానం ఇచ్చారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం అంగన్‌వాడీ కార్యకర్తలకు నెలకు రూ. 4,500, అంగన్‌వాడీ సహాయకులకు రూ. 2,250 గౌరవ వేతనం చెల్లిస్తున్నట్లు, అదనంగా కార్యకర్తలకు రూ. 500, సహాయకులకు రూ. 250 ప్రోత్సాహకం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు తమ వనరుల మేరకు మరింత గౌరవ వేతనం అదనంగా చెల్లించవచ్చని తెలియజేశారు. అలాగే, సూపర్వైజర్ పోస్టుల్లో 50 శాతం అంగన్‌వాడీ కార్యకర్తలు, 50 శాతం అంగన్‌వాడీ సహాయకులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని రాష్ట్రాలకు సూచించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన కింద రూ. 2 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన కింద రూ. 2 లక్షల ప్రమాద భీమా, పాక్షిక వైకల్యం కోసం రూ. 1 లక్ష బీమా కవరేజ్ అందజేయబడుతోందని పేర్కొన్నారు. 60 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ అందించేందుకు ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌ధన్ పథకంలో నమోదు చేయాలని రాష్ట్రాలకు సూచించారని చెప్పారు. అదనంగా, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కవరేజ్ విస్తరించబడిందని తెలిపారు. సంవత్సరానికి 20 రోజుల సాధారణ సెలవులు, గర్భస్రావానికి 45 రోజుల సెలవు, 180 రోజుల ప్రసూతి సెలవు, రెండు సెట్ల యూనిఫాంలు కూడా అందజేస్తున్నారని పేర్కొన్నారు.

# టిఆర్టిఎఫ్ వేములవాడ మండల అధ్యక్షునిగా కోల వినయ్ కుమార్


తుమ్మల బాబురాజు


కోల వినయ్ కుమార్

**నేటిసాక్షి ప్రతినిధి వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టి ఆర్ టి ఎఫ్) వేములవాడ మండల శాఖ సమావేశం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నాంపల్లి యందు మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశానికి సభాధ్యక్షులుగా టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ అధ్యక్షతన వేములవాడ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది. ఈ మండల శాఖ ఎన్నికల అధికారిగా టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ వ్యవహరించగా ఎన్నికల పరిశీలకులుగా టిఆర్ టిఎఫ్ రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్ వ్యవహరించారు. నూతన కార్యవర్గంలో వేములవాడ మండల అధ్యక్షులుగా కోల వినయ్ కుమార్ (సోషల్ స్కూల్ అసిస్టెంట్ యుపిఎస్ నాంపల్లి పాఠశాల) ప్రధాన కార్యదర్శి గా తుమ్మల బాబురాజు (తెలుగు స్కూల్ అసిస్టెంట్ జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ వేములవాడ) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షులుగా ఉ మారాణి, నామ శ్రీలత, కార్యదర్శులుగా బాలకృష్ణ, వంకాల లక్ష్మీ రాజం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికైన కోల వినయ్ కుమార్, తుమ్మల బాబు రాజు తమ ఎన్నికకు సహకరించిన జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది. టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ. పిఆర్సి గడువు పూర్తయి రెండు సంవత్సరములు గడిచినను నివేదిక తెప్పించుకొని అమలు పరచకపోవడం సరైన పద్ధతి కాదని వెంటనే తెప్పించుకుని 60% ఫిట్మెంట్తో పి ఆర్ సి అమలు చేయాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేసినారు. అదేవిధంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన డిఏలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ మాట్లాడుతూ... టెట్ క్వాలిఫై అయిన ఉ పాధ్యాయులే ప్రమోషన్కు మరియు ఉద్యోగంలో కొనసాగడానికి అర్హులని సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టులో తిరిగి కౌంటర్ రివ్యూ పిటిషన్ వేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. ఈ సమావేశంలో టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, రాష్ట్ర బాధ్యులు పోతుగంటి రమేష్, మహేశు ని లక్ష్మీనారాయణ, గుగులోతు రమేష్, బూట్ల శ్రీనివాస్, కోల వినయ్ కుమార్, తుమ్మల బాబు రాజు, మెకార్తి ఉ మారాణి, నామ శ్రీలత, బాలకృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# అపోలో క్యాంపస్‌లో జోరుగా స్వచ్ఛతే సేవా కార్యక్రమాలు

## హౌస్ కీపింగ్ సిబ్బందికి సమగ్ర వైద్య పరీక్షలు




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అపోలో నాలెడ్జ్ సిటీలో పెద్ద ఎత్తున స్వచ్ఛతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా హౌస్ కీపింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి వైద్య పరీక్షలు చేపట్టారు. ది అపోలో యూనివర్సిటీ స్టూడెంట్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మంగళవారం వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు స్వయంగా పరిశీలించారు. ఈ నెల 26వ తేదీ నుండి అపోలో క్యాంపస్‌లో హౌస్ కీపింగ్ సిబ్బంది తమ ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరీక్షించుకుంటున్నారు. సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైతే మందులు ఉచితంగా అందిస్తున్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ %-% "క్యాంపస్‌లో సిబ్బంది శ్రద్ధగా, నిశ్శబ్దంగా వారి పని చేస్తున్నారని. వారి కృషి పరిసరాలను ఆరోగ్యకరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. అపోలో అవసరమైన వైద్య పరీక్షలు, మందులు, నిరంతర పర్యవేక్షణ ద్వారా సిబ్బంది ఆరోగ్యం పట్ల పూర్తి బాధ్యత వహిస్తుంది" అని అన్నారు. ప్రొఫెసర్ ఎం. పోతరాజు మాట్లాడుతూ: "హౌస్ కీపింగ్ సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే అపోలో నాలెడ్జ్ సిటీలోని క్లినిక్ సెంటర్ ద్వారా అవసరమైన వైద్య సేవలు తక్షణమే అందిస్తాము. కేవలం వైద్య పరీక్షలకే పరిమితం కాకుండా, సిబ్బంది భవిష్యత్తు ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడడం అపోలో నిబద్ధతకు నిదర్శనం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో (ఎ ఐ ఎం ఎస్ ఆర్) అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణ, హెల్త్ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ హసీనా, డాక్టర్ అశోక్‌రెడ్డి, డాక్టర్ హేమంత్, వైద్య సిబ్బంది, హెల్త్ క్లబ్ విద్యార్థులు, హౌస్ కీపింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# టి పి సి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ని కలసిన ఏళ్ల సంతోష్



**నేటి సాక్షి ఉప్పల్, సెప్టెంబర్ 30 :** ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ ఏళ్ల సంతోష్ తెలంగాణ పి సి సి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల సమస్యలపై చర్చించరు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ప్రవేట్ విద్యాసంస్థలలో ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల పిల్లలకు ఉచితంగా విద్యను అందించాలని వినతి పత్రం అందజేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయత సమ్మేళనం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్మనూర్ గ్రామంలో ఎస్ఎస్సి 1992 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించడం జరిగింది. అందరూ తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువుకున్న పాఠశాల పరిసరాలు,చిలిపి చేష్టలు, తీపి గుర్తులు, ఆడిన ఆటపాటలు నెమరువేసుకున్నారు. గురులైన మాణిక్యప్రభు ,రాంప్రకాశ్ గుప్తా , హన్మిరెడ్డి ,గోపాలరావు ,నాగరత్నమ్మ , అమ్మక్క , రహమాన్ లను సన్మానించి పాదాభివందనం చేసి మెమెంటోలు ,బహుమతులు అందచేశారు

# బ్యానర్లు కట్ అవుట్ల తొలగింపు

## ఎన్నికల నిబంధనాలను పాటించాలి

## మరికల్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో పలు రాజకీయ నాయకుల బ్యానర్లను చిత్రపటాలను గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల అధికారుల ఆదేశాల ప్రకారం గ్రామాలలో పలు రాజకీయ నాయకులు గతంలో బ్యానర్లను కట్ అవుట్లను తొలగింపు కార్యక్రమాన్ని మంగళవారం నాడు నిర్వహించారు. అదేవిధంగా గ్రామాల్లో గతంలో ఏర్పాటు చేసిన విగ్రహాలకు సిబ్బంది ఆధ్వర్యంలో ముసుగులు వేశారు. ఎలక్షన్ అనంతరం తీసివేయడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి వివరించారు.

# కుక్కల నుండి చిన్నారులను కాపాడండి

## పేట జిల్లా అధికారులకు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ వినతి....



**నేటి సాక్షి, నారాయణపేట,సెప్టెంబర్ 30 :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని 3వ వార్డు శ్రీనగర్ కాలనీ, శాసన్ పల్లి రోడ్డు, గాంధీ నగర్ ,సింగర్ వీధులలో కుక్కల బెడద ఎక్కువ అయ్యిందని వాటి నుండి చిన్నారులను కాపాడాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ మున్సిపల్ కమిషనర్, పేట జిల్లా అధికారులను కోరారు. వీధిలో కుక్కలతో పాటు పిచికుక్కలు సైతం తిరుగుతున్నాయని వాటిని పట్టుకోవాలని అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు ఆమె గుర్తు చేశారు. అంతేకాక చిన్నారులు ఒంటరిగా వెళు తున్నారని వారిపై దాడి చేసే అవకాశాలు ఉన్నాయని వెంటనే కుక్కలను పట్టుకోవాలని అన్నారు. వాటి అరుపులతో రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు ఆ వీధి ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. అంతేకాక రేబిస్ వ్యాధి రోజురోజుకు కుక్కల నుండి పెరుగుతుందని దీని ద్వారా చిన్నారులకు సోకే అవకాశాలు ఉన్నాయని వెంటనే కుక్కలను పట్టుకుని వాటికి చికిత్సలు నిర్వహించాలని ఆమె ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులను కోరారు.

# 100 సంవత్సరాలు పూర్తయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్



**నేటి సాక్షి, నారాయణపేట సెప్టెంబర్ 30 :** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంలో మద్దూరు మండల కేంద్రంలో సమావేశం నిర్వహించనైనది ఈ సమావేశంలో సంఘ సేవకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర హిందూ వాహిని యాదిరెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థాపించినప్పటి నుండి ఆర్ఎస్ఎస్ దేశంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి హిందూ సమాజాన్ని బలోపేతం చేస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జమ్మి చెట్టుకు శక్తి పూజను చేయడమైనది ఇట్టి కార్యక్రమం విజయవంతం చేయుటకు సంఘ సేవకులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ రెడ్డి ప్రశాంత్ సూర్యప్రకాష్ కాల్ అప్ప మద్దూర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అలంపూర్ శక్తి పీఠాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) మంగళవారం దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అలాగే బాల బ్రహ్మేశ్వర స్వామి వారిని కూడా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు

## అల్లూరి శ్రీనాథ్ రెడ్డి



**నేటి సాక్షి, గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి లోని రంగనాయక స్వామి ఆలయం ఆవరణలో రంగనాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి దర్శించుకున్నారు.ఆయన వెంట గునుకుల కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రవికుమార్ గౌడ్ మరియు కాల్వ పెద్ద కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ యువజన మండల ఉపాధ్యక్షులు లింగంపల్లి హరీష్, మహిపాల్ రెడ్డి, రంగనాయక యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మరియు యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవిగా అలరించిన వైష్ణవి మాత

## సామూహిక చండీ హెూమం తో దద్దరిల్లిన ఆలయం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో దేవీ నవరాత్రుల్లో తొమ్మిదవ రోజున దుర్గాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన వైష్ణవి దేవి దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా చండీ హెూమం ప్రత్యంగిరా హెూమం లక్ష్మీ హెూమం వేద పండితులు విశ్వనాథ్ శాస్త్రి గారిచే ఎంతో ఘనంగా జరిగాయి పీలేరు,మదనపల్లి, పలమనేరు, పుంగనూరు,చౌడేపల్లి, ,చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారి హెూమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు ఆలయ అర్చకురాలు శ్రావణి ఉదయమే అమ్మవారికి పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దుర్గాదేవి అలంకారంలో దర్శన భాగ్యం కల్పించారు ఈరోజు ఉపయోదారులుగా పలమనేరు కు చెందిన ఉమాశంకర్ ధర్మపత్ని రజిత, మునిరత్నం రెడ్డి ధర్మపత్ని గీత, పుంగనూరు కు చెందిన వేణు ధర్మపత్ని శిల్ప, తెల్ల నీళ్లపల్లి కి చెందిన శంకర్ రెడ్డి ధర్మపత్ని శంకరమ్మ, బిల్లేరుకు చెందిన ఆనందాచారి ధర్మపత్ని రత్నమ్మ పుదీపట్లకు చెందిన ఆంజప్ప ధర్మపత్ని అంజమ్మ ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

# పేటలో విద్యాశాఖ పై సమీక్ష సమావేశం





## నారాయణపేట జిల్లా కలెక్టర్....

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 30 :** నారాయణపేట్ జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్త పట్నాయక్ మంగళవారం నాడు విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ గారు సమావేశంలో పలు అంశాలను పరిశీలిస్తూ, అక్టోబర్ 15 లోగా ప్రతి అంశంలోనూ స్పష్టమైన పురోగతి సాధించాలి అని అధికారులను ఆదేశించారు.

## సమీక్షలో చర్చించిన ముఖ్యాంశాలు:

విద్యార్థుల నమోదు : ఆధార్ లింకేజీ, ఆమోదాలు, మిస్సింగ్ స్టూడెంట్స్ వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక వసతులు: పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్, తాగునీరు లేని చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రాప్‌బాక్స్ అప్‌లోడ్స్ & హాజరు: ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతాలు పెంచి, పెండింగ్ ఉన్న రిజిస్ట్రేషన్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఆధార్ – జనరేషన్: ప్రతి విద్యార్థి ఆధార్ ధృవీకరణ పూర్తయ్యేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు.స్కూల్ యూనిఫార్మ్‌లు: అన్ని విద్యార్థులకు జతల వారీగా దుస్తులు సకాలంలో పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్నెట్ & కంప్యూటర్ రిపేర్లు: అన్ని పాఠశాలల్లో డిజిటల్ లెర్నింగ్ కోసం అవసరమైన సదుపాయాలు కల్పించాలని చెప్పారు. కేజీబీవీల్లో సిబ్బంది నియామకాలు: ఖాళీగా ఉన్న నాన్–టిచింగ్ పోస్టులను నియమావళి ప్రకారం తక్షణమే భర్తీ చేయాలని సూచించారు. సివిల్ వర్క్స్: కేజీబీవీల మరమ్మత్తులు, భవితా సెంటర్ల పనులు, భవనాల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఒక పేడ్ మాకే నామ్' కార్యక్రమం: మొక్కలు నాటడంలో అన్ని పాఠశాలలు 100%గా పాల్గొనాలని, కనీసం 100 మొక్కలు నాటి ఫోటోలు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని సూచించారు. విద్యార్థుల భోజన సరఫరా, ఆరోగ్య పరీక్షలు, న్యూట్రిషన్ గార్డెన్ల ఏర్పాటులో లోపాలు సరిచేయాలని ఆదేశించారు. ప్రోగ్రామ్స్: పాఠశాలల్లో ఫంక్షనల్ రీడింగ్ కార్నర్స్ ఏర్పాటుతో పాటు, ఖాన్ అకాడమీ వనరులను వినియోగించుకోవాలని సూచించారు. కాంప్లెక్స్ మీటింగ్స్ & లైబ్రరీలు: ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థుల పఠన అలవాట్ల పెంపు కోసం లైబ్రరీ పీరియడ్స్ తప్పనిసరి చేయాలని చెప్పారు. పీఎంఎస్‌హెచ్ఆర్ఐ (పీఎం శ్రీ) బడ్జెట్: సంబంధిత మండలాలు వెంటనే బిల్లులు సమర్పించాలని ఆదేశించారు. టాస్ & ఉల్లాసం ప్రోగ్రామ్‌లు: నాన్–లిటరేట్ నమోదు, అడల్ట్ ఎడ్యుకేషన్ కార్యకలాపాలను పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్ గారు ప్రతి ఎంఇఓ, సీహెచ్చెమ్, హెడ్మాస్టర్స్, ఉపాధ్యాయుడు సమన్వయంతో పనిచేస్తూ జిల్లా విద్యా రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నిర్దేశించిన అక్టోబర్ 15 గడువు నాటికి ప్రతి అంశంలో ఫలితాలు కనబడాలని స్పష్టమైన గడువు విధించారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజు, ఏఎం ఓ విద్యాసాగర్, సీఎంఓ రాజేంద్ర కుమార్, ఎస్వో నాగార్జున, నర్మద మరియు అన్ని మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ దగ్గర కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులలకు మరియు గర్భిణీ లకు పండ్లు, బ్రెడ్, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పదవి ఉన్నా, లేకపోయినా ప్రజాజీవితంలో ఉంటూ ప్రజా సేవ చేయడంలో ఆల వెంకటేశ్వర్ రెడ్డి ముందుంటారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆలన్న చేసిన కృషి మరవలేనిదన్నారు. ఆయన ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు ప్రతి రోజు నియోజకవర్గంలోని ఏదో ఒక మండలం లో లేదా గ్రామం లో జనం మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అనునిత్యం వారికి అండగా ఉంటూ జనం గుండెల్లో నిలిచి పోయారన్నారు. బీఆర్ఎస్ శ్రేణులంతా కలిసి ఆల వెంకటేశ్వర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ నియోజకవర్గానికి మళ్ళీ ఆయనే ఎమ్మెల్యే కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహా రెడ్డి, మాజీ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, నాయకులు కొండా భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు మున్నూరు బాల్ రాజు, మాజీ ఎంపిటిసి డా. ఉస్కిల వెంకట్రాములు, సత్యం సాగర్, చల్మా రెడ్డి, యుగందర్ రెడ్డి, రాధా కృష్ణ, నరేష్, జకి, సయ్యద్ గౌస్, భాస్కర్ రెడ్డి, పరమేష్, బీసు శ్రీనివాస్ రెడ్డి, అంబేద్కర్, మెకానిక్ అంజి, శాలి ఆంజనేయులు, గుంతపల్లి అంజి, సదానంద్, సత్తి, అజారుద్దీన్, మధుసూదన్, రాజు, బాలు, రాము, వెంకటేష్, వాసు, షరీఫ్, ఖాజా మరియు మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వృత్తి విద్యపై అవగాహన

- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వృత్తి విద్యపై అవగాహన కార్యక్రమం
- కథలాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అందించిన శిక్షణ





**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** దసరా సెలవుల సందర్భంగా, కథలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు కోరుట్ల ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి వృత్తి విద్యపై పది రోజులపాటు ఇంటర్న్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ప్రత్యేక శిక్షణలో విద్యార్థులకు ప్రాథమిక చికిత్స అందించడంలో సూత్రాలు, ల్యాబ్ వినియోగం మరియు కంప్యూటర్ పరిజ్ఞానం వంటి ముఖ్య అంశాలు పాఠశాల సెలవుల్లో నేర్పించడం జరిగింది.

## వృత్తి విద్యతో మెరుగైన భవిష్యత్తు

విద్యార్థులు, ఈ శిక్షణ ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకొని, రోగులకు ఎలా సహాయం చేయాలో నేర్చుకోగలుగుతారు. ఆసుపత్రి సిబ్బంది వారిచే అందించబడిన ఈ శిక్షణ కార్యక్రమం, దసరా సెలవుల సందర్భంగా మాత్రమే కాకుండా, ఇతర సెలవులలో కూడా నిర్వహించబడతుందని సూపరింటెండెంట్ డా. సునీత రాణి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కథలాపూర్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఒకేషనల్ ట్రైనర్ సుప్రియ, ఆసుపత్రి సిబ్బంది మరియు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమిస్తాపూర్ దేవాలయంలో సరోజ్ రెడ్డి పూజలు

- సాక్షి గణపతి దేవాలయంలో నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి ప్రత్యేక పూజలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 30 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ లో ఉన్న సాక్షి గణపతి దేవాలయంలో మంగళవారం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు, హైకోర్టు న్యాయవాది మందడి సరోజ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలతో పాటు దేవీ నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారికి మందడి సరోజ్ రెడ్డి ఈ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆల శ్రీకాంత్ రెడ్డి, బాల్ రెడ్డి, వెంకటయ్య, రాఘవేందర్ రెడ్డి, శీను నాయక్, ఆగిరి వెంకటేష్, దామోదర్, ఆగిరి సత్యం గౌడ్, నవీన్ లతో పాటు మందడి సరోజ్ రెడ్డి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన మంత్రి

- వరద ఉధృతి వల్ల నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి
- నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కలెక్టర్ గారికి ఫోన్ చేసి మంత్రిగారు చెప్పడం జరిగింది



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 30 :** కర్ణాటక రాష్ట్రంలో క్లౌడ్ బరెస్ట్ వల్ల కృష్ణానది ఉగ్రరూపం దాల్చింది.ఈ నేపథ్యంలో వరద నీటిని కిందికి వదలటంతో మక్తల్ నియోజకవర్గం కృష్ణా మండలంలోని వాసవినగర్,కుసుమూర్తి,ఎస్కె పల్లి,తంగిడి, హిందూపూర్, కుసుమూర్తి,మారుతి నగర్ ప్రాంతాలు నీట మునిగాయి.వరద ఎక్కువగా వస్తుందని సమాచారం అందుకున్న మంత్రి వాకిటి శ్రీహరి గారు అధికారులు అందరిని ముందుగానే అలెర్ట్ చేసి తగిన చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. మంగళవారం రోజు ముంపు ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి గారు పర్యటించి పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ 2008-09 సంవత్సరంలో భారీ వరద వచ్చింది.ఆ తర్వాత మళ్ళీ ఇప్పుడే ఆ స్థాయిలో వరద రావడం జరిగింది.దాదాపుగా 6.5 క్యూసెక్కులకు పైగా వరద నీరు కిందికి రావడం జరిగింది.అన్ని శాఖలను సమన్వయం చేసి ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఎలాంటి నష్టం జరుగలేదు.అయిన సరే ప్రజలు అందరు జాగ్రత్తగా ఉండాలి.ముఖ్యంగా యువత ఏం అవుతుందని ఏమరుపాటుగా ఉండకూడదు.ప్రభావిత ప్రాంతాల ప్రజలను అందరిని గుడే బల్లూరు ప్రభుత్వ పాఠశాల, మేరి పాఠశాలల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి ఆశ్రయం కల్పించారు.వరదల వల్ల పంట నష్టం బాగా జరిగింది.వరద తగ్గిన తరువాత నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ కు ఎమ్మార్వోకు ఆదేశించారు.నష్టపోయిన వారిని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుంది అన్నారు.

# బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన కేసీఆర్



- బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో : కార్పొరేటర్ బన్నాల

**నేటి సాక్షి ఉప్పల్ సెప్టెంబర్ 30 :** సద్దుల బతుకమ్మ పండుగని పురస్కరించుకొని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని పలు కాలనీలో బస్తీల్లో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి బతుకమ్మ పండుగ ప్రత్యేకతను తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నే కాకుండా దేశవ్యాప్తంగానే కాకుండా యావత్ ప్రపంచానికే బతుకమ్మ గొప్పతనాన్ని మన సాంప్రదాయాన్ని ఎంతో పెంపొందించారని, ప్రపంచంలో ఎక్కడైనా దేవుళ్లను పూజించే సాంప్రదాయాన్ని చూసాము కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే సాంప్రదాయం కేవలం మన తెలుగు ప్రజలలోనే ఉన్నదని అన్నారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని బ్యాంక్ బతుకమ్మ పార్కులో అన్ని ఏర్పాట్లు చేశామని, డివిజన్ ప్రజలకు బతుకమ్మ ఆడడానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా బస్తీలలో కాలనీలలో బతుకమ్మ సంపులకు కవర్లు జెసిపి తో బతుకమ్మ వేయడానికి సంపులు ఏర్పాటు చేశామని డివిజన్లో అన్ని ప్రాంతాలలో బతుకమ్మ నిమజ్జనానికి జిహెచ్ఎంసి ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ద్వారా లైట్లు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. బతుకమ్మ సంబరాల అనంతరం చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ ప్రజలు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అందరూ కూడా దసరా పండుగను పిల్లాపాపలతో సంతోషంగా జరుపుకోవాలని ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు.

# భవాని స్వాములకు అన్న ప్రసాదం వితరణ

- భవాని స్వాములకు అన్న ప్రసాదం వితరణ వ్యాల్ల హరీష్ రెడ్డి



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** అమ్మవారి స్మరణలో భవాని దీక్షాపరులు గోదావరిఖని జయదుర్గ ఆలయంలో భవాని దీక్ష మాల ధారణ స్వాములకు మంగళవారం విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి, వ్యాల్ల శ్రావ్య హరీష్ రెడ్డి, దంపతులతో కలిసి అన్న ప్రసాదం( బిక్ష) వితరణ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గంలో దసరా, శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరా ఉత్సవాలు జరుపు కుంటారని రామగుండం నియోజకవర్గంలో కూడా రాక్షస పాలన సంహారం జరిగి రాబోయే రోజుల్లో ఘనంగా విజయ గర్వంతో ఉత్సవాలు జరుపుకునేలా అమ్మలగన్న అమ్మ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు అందజేయాలని కోరారు. అమ్మవారి కంకణదీక్షా పరులు శ్రీ కొప్పుల ఈశ్వర్ అమ్మవారి సేవలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం లో జయ దుర్గ ఆలయాన్ని నిర్మించి ఎంతోమంది భక్తులకు పారిశ్రామిక ప్రాంతంలో భక్తి విరాజిల్లేలా కృషి చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఎంతో భక్తిశ్రద్ధలతో భవాని మాల ధారణ చేసి అమ్మవారి స్మరణలో పాల్గొంటున్న భవాని మాలాధీక్షాపరులకు అన్న ప్రసాదం వితరణ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. జగన్మాత శ్రీ జయ దుర్గ అమ్మవారు ఆశీస్సులు రామగుండం నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ అంతర్గాం జడ్పీటీసీ అముల నారాయణ, మూల విజయ రెడ్డి, జాహిద్ పాషా, సిగిరి రాము, పోలాడి శ్రీనివాస్ రావు, నడిపెల్లి సాయి, వంశీకృష్ణ, పోయిల రవి, కొండా సురేష్, రవీంద్ర చారి, బొడిగె శ్రీనివాస్, యుగంధర్, మొలుగూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రోత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



- అమ్మవారి సేవలో కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** కోరుట్ల పట్టణంలోని శ్రీ దుర్గా దేవాలయంలో నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మరియు కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు

ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ దంపతులను శాలువాతో సత్కరించి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం, విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులు అన్న ప్రసాద వితరణలో కూడా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు-సరోజమ్మ దంపతులతో పాటు, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, దగ్గుల నర్సయ్య, గుడ్ల శీను, గెల్లే గంగాధర్, ఎక్కాల్ దేవి నవీన్, ఊరడి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మిథున్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని దిగుపల్లి పంచాయతీ కూలింపల్లి క్రాస్ వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాన్ని చేశారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసిపి అగ్రనేతులపై కక్ష సాధింపు చర్యలు చేస్తుందన్నారు స్కామే లేని లిక్కర్ లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డిని అన్యాయంగా కేసులో ఇరికించారన్నారు ఎప్పటికైనా ధర్మం గెలుస్తుందని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారని తన కుమారుడు కడిగిన ముత్యముల జైల నుంచి వస్తాడని ఆయన ఆనాడే చెప్పారన్నారు అనంతరం కోటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగిరెడ్డి షంషీర్ మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ బోయకొండ మాజీ చైర్మన్ శంకర్ నారాయణ మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ నియోజకవర్గ ఎస్టీ సెల్ మహిళా అధ్యక్షురాలు అనుప్రియ శెట్టిపేట శంకరప్ప రాజన్న వైసిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అమ్మవారి సన్నిధిలో.. బతుకమ్మ ధూంధాం

**పోడ చెట్టు దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించిన నవీన్ కుమార్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్, మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కాళీఘాట్ దుర్గ మాత అమ్మవారి వద్ద బతుకమ్మ దుంధాం కార్యక్రమం మరియు బొడ్రాయి పోడ చెట్టు దుర్గామాత అమ్మవారి సన్నిధిలో అన్నప్రసాద కార్యక్రమం బ్రహ్మాండంగా నిర్వహించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బూర్గుల నవీన్ కుమార్ తెలియజేశారు.. అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని.. కోరుతూ.. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు

# పాశం నరసింహారావుని ఘనంగా సన్మానించిన జర్నలిస్ట్ శ్రీకాంత్

**జర్నలిస్ట్ చిక్కిరి.శ్రీకాంత్ అమ్మవారి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. అంబేద్కర్ కాలనీలోని.. దుర్గామాత అమ్మవారికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ అమ్మవారికి పూజలు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా.. రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు.. రావడంతో ఘనంగా సన్మానించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు.. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




బుధవారం
1 అక్టోబర్ 2025

# ప్రత్యేక పూజలకు పాల్గొన్న ఎమ్మెల్యే

- **శ్రీ దుర్గా మాత ఆలయంలో ప్రత్యేక పూజలకు పాల్గొన్న ఎమ్మెల్యే**

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ RG-1 ఏరియా వర్క్‌షాప్ ఆలయంలో నిర్వహించిన దుర్గామాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దుర్గాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ శ్రద్ధా పూర్వక కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల శాంతి, సమృద్ధి మరియు ప్రాంత అభివృద్ధి కోసం ఆ అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి, దుర్గామాత చిత్రం బహూకరించారు. కార్యక్రమంలో RG-1 జీఎం శ్రీ లలిత్ కుమార్ డిప్యూటీ జీఎం జితేందర్ సింగ్, ఇతర సింగరేణి అధికారులు, కార్మికులు, మరియు అనేకమంది స్థానిక భక్తులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించబడింది. ప్రజల ఆశీర్వాదాలు, దేవి కృపతో రామగుండం మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రశాంతంగా దసరా వేడుకలు జరుపుకోవాలి

**మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మీ లక్ష్మణ్**




**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్)** : గన్నేరువరం మాజీ సర్పంచ్ పుల్లెల లక్ష్మీ లక్ష్మణ్ మండల ప్రజలుకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ కష్టాలన్నీ తొలిగి ప్రతి ఇంట్లో సుఖసంతోషాలతో దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు.

# మరికల్ లో భారీ కాషాయ జెండా ఏర్పాటు



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 30 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో దసరా పండగ సందర్భంగా ముందస్తుగా గ్రామ యువకుల ఆధ్వర్యంలో భారీగా కాషాయం జెండాను ఏర్పాటు చేశారు. దసరా పండుగ రోజున ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

# డిప్యూటీ కలెక్టర్ మంద అపూర్వకు శుభాకాంక్షల వెల్లువ



**నేటి సాక్షి (పూరేళ్ళ బాపు )జగిత్యాల :** జగిత్యాల (సెప్టెంబర్ 30):తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో అత్యున్నత ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికైన మంద అపూర్వకు సమీప బంధువైన జగిత్యాల జిల్లాకు చెందిన రైల్వే కాంట్రాక్టర్ వాసాల శేఖర్ అభినందించారు .ఈ సందర్భంగా వాసాల శేఖర్ మాట్లాడుతూ భవిష్యత్తులో తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నతపదవులు అదోరోహించాలని తెలంగాణ ప్రజలకు ప్రభుత్వఅధికారిగా సేవలు చేయాలనీ ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేసారు. మా కుటుంబం నుండి అపూర్వ డిప్యూటీ కలెక్టర్ గాఎంపికకావడం ఆనందంగాఉందన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల ముఖ్య సమావేశం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 30:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు జెడ్పిటిసి,ఎంపిటిసి మరియు గ్రామపంచాయతీ ఎన్నికలపై కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు. కలెక్టర్ నారాయణరెడ్డి,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎర్ర నవీన్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు,అధికారులు హాజరయ్యారు

# మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేఖంగా నిరసన



- **చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా**
- **ప్రభుత్వ చర్యలను తప్పుపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మెడికల్ కాలేజీలను ప్రయివేటీకరణ చేయడాన్ని వ్యతిరేఖిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. చంద్రగిరి క్లాక్ టవర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నాయకులు ప్రభుత్వం చర్యలను తప్పుబట్టారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు శెల్వం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదేళ్లు ముఖ్యమంత్రిగా వున్న జగన్మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను కట్టిస్తే 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకునే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని మెడికల్ కాలేజీలను కట్టించారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిధులతో మెడికల్ కాలేజీలను కట్టించినప్పటికీ వాటిని ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని చూడటం, పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయడమే అవుతుందన్నారు. అనంతరం పాకాల ఎంపీపీ లోకనాథం మాట్లాడుతూ జగనన్న మంచి పేరు వస్తుందన్న అక్కసుతో పేద విద్యార్థులకు అన్యాయం చేయడానికి కూటమి ప్రభుత్వం దిగజారడం చూస్తుంటే ఈ ప్రభుత్వానికి పతనం తప్పదనిపిస్తోందని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజల సంపదతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపేలా చూడాలని డిమాండ్ చేశారు. అనంతరం తిరుపతి రూరల్ మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు లక్ష్మయ్య మాట్లాడుతూ జగనన్న పాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్యను, వైద్యంను విరివిగా అందించాలన్న సంకల్పంతో మెడికల్ కాలేజీలను నిర్మిస్తే ఈ ప్రభుత్వం వాటిని పేదలకు దూరం చేయాలని అడ్డగోలుగా ప్రయివేటీకరణకు టెండర్లు పిలవడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలు చేసి ప్రశ్నించే వారి గొంతు నులిమేయడమే కాకుండా పేదలకు అందాల్సిన ఖరీదైన వైద్య విద్యను దూరం చేస్తోందని, ఈ చర్య క్షమించరానిదన్నారు. అన్ని వర్గాల ప్రజలు దీనిపై స్పందించి గత ప్రభుత్వంలో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మల్లారపు వాసు, చంద్రగిరి మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు అజయ్, విద్యార్థి విభాగం నేత ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షలతో పేదలకు మెరుగైన వైద్యం, వైద్య విద్యను దూరం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ ఎస్సీ విభాగపు నేతలు సందిపుట్టి బాల, వినోద్, ప్రవీణ్, హరి, పందిటి గోపి, మురళి, రమేష్, రాజ, పాకాల మండలం నుంచి ఎస్సీ సెల్ అధ్యక్షులు భాను, గోపి, మనోజ్, వినోద్, హరీష్‌లతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

- **నారాయణపేట జిల్లా పోలీస్**
- **పోలీసు, రెవిన్యూ అధికారులు....**

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 30 :** ప్రతి నెల చివరి తేదిన పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే) నిర్వహించడం జరుగుతుంది అని నారాయణపేట జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్, రెవెన్యూ అధికారులు కొన్ని గ్రామాలను సందర్శించి ప్రతి నెల చివర పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కొన్ని సంవత్సరముల క్రితం కుల వివక్ష ఉండేది అని ప్రస్తుతం అంతగా లేనప్పటికీ అక్కడక్కడ గ్రామాలలో ఉన్న అసమానతలను అంటరానితనాన్ని, కుల వివక్షను నిర్మూలించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దానికి కృషి చేయాలని అన్నారు. కుల నిర్మూలనకు, ఎస్సీ ఎస్టీ కులాల వారిని చైతన్య పరుచుటకు, వారిని అభివృద్ధి వైపు నడిపించుటకు పోలీస్ శాఖ గ్రామాలలో రెవెన్యూ శాఖ అధికారుల సమన్వయంతో పౌరహక్కుల రక్షణ దినోత్సవం నిర్వహి ంచడం జరుగుతుంది అని అన్ని కులాలకు చెందిన వారిని గ్రామాలలో సమావేశం నిర్వహించి చట్టాలను అమలు చేయు విధానం గురించి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావడం కుల వివక్ష నిర్మూలనపై అవగాహన కల్పించడం వల్ల అందరికి అవగాహన చైతన్యం ఉంటుందని అన్నారు. పౌర హక్కుల దినం నిర్వహించడం గ్రామాల్లో ఇంకా కుల వివక్ష అంటరానితనము దళితుల భూవివాదాలు మహిళలపై అత్యాచారాలు నిరోధించడం జరుగుతుందన్నారు. కులం పేరుతో ఎవరినైనా దూషిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంటరానితనం నేరమన్నారు. కులమతాల్లో తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంగా ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ అధికారులు గ్రామ ప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.



# తిరుపతిలో యువి స్పేష్ స్టేషన్ ప్రారంభం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** అల్ట్రావయోలెట్ తమ జాతీయ కార్యకలాపాలను విస్తృతం చేసింది, దేశవ్యాప్తంగా 26 నగరాల్లో తమ కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తుంది అందులో భాగంగా తిరుపతిలో యువి స్పేస్ స్టేషన్ ను ప్రారంభించినట్లు ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గజానన్ తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యు వి స్పేస్ స్టేషన్ ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ డీలర్ ఎస్ఎన్ ఆటోతో భాగస్వామ్యం చేసుకుని ప్రారంభించిన యువి స్పేస్ స్టేషన్, వినియోగదారులకు అల్ట్రావయోలెట్ మోటర్ సైకిళ్ళు,ఎక్స్-47, ఎఫ్77 మ్యాచ్ 2, ఎఫ్ 77 సూపర్ స్ట్రీట్ లను ప్రత్యక్షంగా వీక్షించటానికి,సమగ్ర అనుభవాన్ని పొందటానికి సహాయ పడుతుందన్నారు. యువి స్పేస్ స్టేషన్ ఒక 3ఎస్ సౌకర్యం. టెస్ట్ రైడ్ అనుభవం, అమ్మకాలు, సేవ వివిధ రకాల మోటర్ సైకిల్ ఉపకరణాలతో సహా అన్నీ ఒకే చోట అందిస్తూ లీనమయ్యే అనుభవాలను అందించడానికి ఇది రూపొందించబడిందని తెలిపారు. అల్ట్రావయోలెట్ తాజా ఆవిష్కరణ , ఎక్స్-47 క్రాస్‌ఓవర్ ప్రపంచంలోనే మొట్టమొదటి కెమెరా, రాడార్ అనుసంధానిత మోటర్ సైకిల్ ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన ఆన్‌బోర్డ్ ఛార్జర్‌ను కూడా పరిచయం చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ డీలర్ ప్రిన్సిపల్ సుధాకర్.ఎన్, ఆ సంస్థ ప్రతినిధులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
1 అక్టోబర్ 2025


# ‘స్థానిక ఎన్నికల కోడ్’ నియమాలు తప్పక పాటించాలి

- ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచన



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సమావేశంలో, రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో నియమావళిని కట్టుబడి పాటించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. సోమవారం నుండి అమలులోకి వచ్చిన ఎన్నికల నిబంధనలను, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇక, గోడపై రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించాలని, ఎన్నికల నియమాలను ఉల్లంఘించి అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.

### ఎన్నికల నియమావళి: అనుమతులు అవసరం

జిల్లా కలెక్టర్ మద్దతు వ్యక్తం చేస్తూ, ఎన్నికల సమయంలో గోడ వ్రాతలు, ఫ్లెక్సీ బ్యానర్లు, గోడ పత్రికలను నిర్వాహకుల అనుమతి తీసుకొని మాత్రమే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇక, ఎన్నికల ప్రాంతాల్లో నిబంధనలు ఉల్లంఘించే పరిస్థితులు జరగకుండా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయన, ‘ఎన్నికల సమయంలో ప్రభుత్వం నియమాలు తప్పకుండా పాటించాలని, వేర్వేరు పార్టీలకు సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని నిర్ణయించాం’ అని తెలిపారు.

### కంట్రోల్ రూమ్ ఏర్పాటు: ఎన్నికల సమీక్ష

ఆలానే, జిల్లా కలెక్టరేట్ లో ఎన్నికల సమయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటును చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. దీనిని ప్రజలు ఆహ్వానించే ఫోన్ నెంబర్ 9666234383 ద్వారా సంప్రదించవచ్చని చెప్పారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఎలాంటి సమస్యలు వచ్చి నిలబడినా, ఎన్నికల సమీక్ష మరింత సమర్థంగా జరగనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు మరియు పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ





- ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, మంగళవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో పటిష్ట కార్యాచరణను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

### స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

ఈ సందర్భంగా, రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం, ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. రెండు విడతలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండగా, మొదటి విడతలో 10 మండలాలు, రెండవ విడతలో 10 మండలాలలో ఎన్నికలు జరుగుతాయని వెల్లడించారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

### ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

ఎన్నికల నిర్వహణలో అమలు చేయాల్సిన చర్యలపై మరింత సమాచారం ఇచ్చిన జిల్లా కలెక్టర్, సిబ్బందికి శిక్షణ, నామినేషన్ స్వీకరణ, పోలింగ్ విధులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభ్యర్థుల ఫైనలైజేషన్ తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఆదేశించారు. ఇక, రి-పోల్ జరగకుండా అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్మోహన్, జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలి

### మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో దామరచర్ల మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హాజరై, దామరచర్ల మండల, గ్రామ కమిటి కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. విభేదాలను పక్కన పెట్టి సర్పంచ్, ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించేలా, ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఇందుకోసం కార్యకర్తలంతా సమష్టిగా ముందుకెళ్లాల్సిన అవసరముందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని, రాత్రిబవంళ్లు కష్టపడి పనిచేస్తేనే మన లక్ష్యాన్ని చేరుకుంటామన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మన పార్టీ గెలువకుండా కార్యకర్తలను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఇబ్బందులకు గురిచేసే అవకాశమున్నదని పేర్కొన్నారు. మనమంతా ధైర్యంగా ముందుకెళ్లి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కైవసం చేసుకోవల్సిన అవసరం ఉందని తెలిపారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పుచేశామని, ప్రజలు పశ్చాత్తాపపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీనీ సక్రమంగా అమలు చేయలేదని, ముఖ్యంగా రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని, ఒక్క యూరియా బస్తా కోసం రోజుల తరబడి సహకార సంఘాల ఎదుట నిలబడుతున్నారని పేర్కొన్నారు. పింఛన్లు పెంచలేదని, రుణమాఫీ చేయలేదన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఈ అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో దుర్గంపూడి నారాయణ రెడ్డి, బైరం సంపత్, ఎండి.యూసుఫ్, అంగోతు హతిరాం నాయక్, కుందూరు వీరకోటి రెడ్డి, లావూరి మేగ్యా నాయక్, కటికం సైదులు రెడ్డి, దారగాని వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, కొండారపు బ్రదర్స్, కొనకంచి సత్యనారాయణ,ధనావత్ ప్రకాష్ నాయక్, కొత్తపేట తండ శ్రీను నాయక్, రాయికింది సైదులు, గుగులోతు వీరబాబు, రాంసింగ్ నాయక్, సచిన్ నాయక్, లావూరి శ్రీను నాయక్, కేతావత్ రవి నాయక్, రవీందర్ నాయక్, కిషన్ నాయక్, బాల శంకర్, గుగులోతు సైదా నాయక్, కట్టేబోయిన నాగరాజు, ధనావత్ వీర నాయక్, తిమ్మాపూర్ రమేష్ నాయక్, సత్యనారాయణ, డశ్రు నాయక్, మాతృ నాయక్, అజ్మీర లింగా నాయక్, ఆడోతు లింగా నాయక్,గోపాల్ రావు, ధీరావత్ పాచు నాయక్, రమావాత్ సైదు నాయక్, కోర్రపిడత లింగా రాజు, రమావాత్ వినోద్ నాయక్, ధీరావత్ రవి నాయక్, దారాగని సురేష్, బాష్య నాయక్, బాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం లో అన్నదాన కార్యక్రమం

- శ్రీ రాజ రాజేశ్వర ఆలయ పూజారి శెట్టే యాదగిరి

**నేటి సాక్షి,చేర్యాల :** అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పూజారి శెట్టే యాదగిరి అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన దుర్గ మాత అమ్మవారికి మంగళవారం ప్రత్యేక అలంకరణ చేపట్టి పంచామృతాభిషేకం, మహామంగళహారతి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ పూజారి శెట్టే యాదగిరి ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదానం చేయగా పెద్ద ఎత్తున స్వీకరించారు. ఈ సందర్భంగా పూజారి యాదగిరి మాట్లాడుతూ. సేవ, దానాలు చేసే ప్రతి ఒక్కరు ఆల యాలలోనే కాకుండా ఆకలితో అల మటిస్తున్న వారికి కడుపునిండా అన్నం పెట్టి నిరుపేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిని ఇస్తుందని అలానే గొప్ప విషయం అన్నారు. అలానే ప్రజలందరూ ఆయు రారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నట్లు యాదగిరి తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి 50కేజీల బియ్యని అందజేసిన బొప్పనపల్లి బాలేష్ ను అభినందించారు.



# మూడనమ్మకాలపై అవగాహన ర్యాలీ

### ప్రోగ్రాం ఆఫీసర్ డి.మధు ఆధ్వర్యంలో




**నేటిసాక్షి,చేర్యాల:** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 7 రోజులు NSS ప్రత్యేక శిబిరంలో భాగంగా ఈ రోజు NSS ప్రోగ్రాం ఆఫీసర్ డి.మధు ఆధ్వర్యంలో మూడనమ్మకాలు నిరక్షరాస్యత,సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ మొదలగు విషయాలపై గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులతో అవగాహన ర్యాలీ ఏర్పాటు చెయ్యడం జరిగింది.సాధారణంగా గ్రామంలో భయం, అజ్ఞానం,అతి విశ్వాసాలను ఆసరాగా చేసుకొని మూడమమ్మకాలపై ఆధారపడుతుంటారు, వీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని వాటికి వీలైనంత దూరంలో ఉండవలెననీ గ్రామస్థులకు నచ్చజెప్పడం జరిగింది. ఉదాహరణకు కొన్ని మూఢనమ్మకాల వల్ల పిల్లి ఎదురవడం,రాత్రి వేళ్ల గోళ్ళ తీసుకోవడం ,సూర్యాస్తమయం తర్వాత ఊడవడం,రాత్రి పూట విజిల్ వేయడం ,కన్ను ఆదరడం మొదలవ్వునవి.

# ఘనంగా తోట కోటి జన్మదిన వేడుకలు



**నేటి సాక్షి,గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్) :** మండలంలోని మైలారం గ్రామానికి చెందిన తోట కోటి బిఆర్ఎస్ జిల్లా నాయకుడు జన్మదిన వేడుకలు కరీంనగర్ లోని ఆయన నివాసంలోఅభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తోట కోటి కేకు కట్ చేసి అభిమానులు స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమంలో మడికంటి శ్రీనివాస్, తోట ప్రశాంత్, పులి రామకృష్ణ, నూకల చింటూ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి గా బోయకొండ గంగమ్మ



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాలలో భాగంగా మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారిని దుర్గాదేవి అలంకారంలో తీర్చిదిద్దారు ఉదయాన్నే ఆలయ అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు అమ్మవారిని పుంగనూరు న్యాయమూర్తి చంద్రశేఖర్ రెడ్డి పలమనేరు ఆర్డిఓ భవానీలు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు వారికి ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం స్వాగతం పలికి దర్శన భాగ్యం కల్పించిన అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు తిరుపతికి చెందిన వేణుగోపాల్ రెడ్డి సుగుణ చౌడేపల్లి రాందేవ్ జువెలరీస్ దేవి మదనపల్లి మణికంఠ సుమీల రామసముద్రం వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు పుంగనూరు బాలాజీ లక్ష్మి అనంతపురం గోపీనాథ్ యాదవ్ మోక్ష వతి లు ఉపయోగాలుగా వ్యవహరించారు వారందరిని యాగశాలలో పలు హెూమాల ముందు కూర్చోబెట్టి హెూమాధి కార్యక్రమాలు అయిన తర్వాత అమ్మవారి ప్రతిమతో పాటు పవిత్ర తీర్థప్రసాదాలు అందించి గౌరవించారు ఆలయ అర్చక అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు

# బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి

- దామరచర్ల మండలంలో బిసి రిజర్వేషన్లు అమలు చేయాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** దామరచర్ల మండల కేంద్రంలో బీసీలకు ప్రభుత్వం నిర్ధారించిన 42 శాతం రిజర్వేషన్లు ఎన్నికల్లో తప్పకుండా అమలు చేయాలని, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఆకాంక్షించారు. రిజర్వేషన్లు పై దామరచర్ల మండల ఎంపీడీవో బీసీ రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించకుండా, బీసీలకు అన్యాయం జరిగే విధంగా దామరచర్ల మండలంలో మెంత్తం 35 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో 100% ఎస్టి జనాభా మేరకు నాలుగు గ్రామపంచాయతీలు కేటాయించగా, మిగిలిన 31 గ్రామపంచాయతీలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం సుమారు, 13 నుంచి 14 గ్రామ పంచాయతీలు బీసీలకు కేటాయించాలి కానీ, బీసీలకు 11 గ్రామపంచాయతీలు మాత్రమే రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని, కేటాయించిన 11 గ్రామపంచాయతీలలో ఏడు గ్రామపంచాయతీలు బండావత్ తండా, మాన్ తండ, జైత్రం తండా, గొనియ తండా, తూర్పు తండా, బాలాజీ నగర్ తండా, నూనావత్ తండా లలో బిసి ఓటర్లు ఒక్కరు కూడా లేనటువంటి ఈ తండాలలో బీసీలకు రిజర్వేషన్ కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని ఆరోపించారు. మిగిలిన కేవలం నాలుగు గ్రామపంచాయతీలు మాత్రమే బీసీలకు రిజర్వేషన్ కేటాయించి 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా, దామరచర్ల మండల అధికారులు కుట్రపన్నారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందిచి, తగిన విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు ఎర్ర మాద కుమార్, పిల్లి రమేష్, జానపాటి సతీష్, బైరం శ్రీను అలియాస్ ముత్తు, శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగూడూరు గ్రామం లో సర్వీస్ రోడ్డును పెంచాలి



- లేదంటే నేషనల్ హైవే పనులను అడ్డుకుంటాం.ఆర్ రమేష్ నాయక్ (ఐ టిడిపి,అధ్యక్షులు)

**నేటి సాక్షి : పాములపాడు సెప్టెంబర్ 30 :** ఎర్రగుడూరు గ్రామం వద్ద నేషనల్ హైవే పనులలో సర్వీస్ రోడ్డు 7.5 మీటర్లు ఉండాల్సి ఉండగా, పనులు చేస్తున్న గుత్తేదారు నిర్లక్ష్యంగా కేవలం మూడు మీటర్ల లోపే నిర్మిస్తూ నిర్లక్ష్యంగా రహదారి నిర్మిస్తున్నాడంతో గ్రామస్తులు మరియు ఐ టిడిపి మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ పనులను అడ్డుకున్నారు. సర్వీస్ రోడ్డులో రెండు వాహనాలు ఎదురెదురుగా క్రాస్ కావాల్సి ఉండగా కేవలం ఒక్క బస్సు మాత్రమే అతి కష్టం మీద క్రాస్ అయ్యే విధంగా సర్వీస్ రోడ్డు డ్రైనేజీ నిర్మిస్తున్నారని రమేష్ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై కంపెనీ నిర్వాహకులకు 7.5 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మించాలని లేదంటే పనులు నిలుపుదల చేయాలని గ్రామంలో కూడా సర్వీస్ రోడ్డు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని, దీనిపై తగిన విధంగా చర్యలు తీసుకొని గ్రామ ప్రజలకు మున్ముందు ఎలాంటి హానీ జరగకుండా ఒకటే బస్సు రావడం మరియు వెళ్ళటం అతి కష్టంగా ఉన్నది.కాబట్టి. ఇలా ఉంటే ప్రమాదాలు జరుగుతాయి.యాక్సిడెంట్లు కూడా జరుగుతాయి.కావున గ్రామంలో అందరికీ అందు బాటులో ఉండేలా ఇప్పుడు సర్వీస్ రోడ్డు పెంచడం వల్ల ఎవరికి ఎలాంటి అపాయం కలుగకుండా క్షేమంగా వారి వారి ప్రయాణాల్లో, వారి గమ్య స్థానాలకు చేరుకుంటారని.ఆర్.రమేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి.దీనిని సరైన రీతిలో సర్వీస్ రోడ్డు నిర్మించిన కుంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తామని రమేష్ నాయక్ అన్నారు.

# 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' సభ్యుల దుర్గామాత దర్శనం

- ప్రత్యేక పూజలు, ఆశీర్వాదం, సమాజ సేవకు సంకల్పం



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో.. శివ మార్కండేయ మందిరంలో గల దుర్గామాత వద్ద నూతనంగా ఆవిర్భవించిన 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' సభ్యులు అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజం నేతృత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవి కోరుట్ల ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ సభ్యులను ఆహ్వానించారు. శాలువాతో గౌరవించి, వారిని ప్రత్యేకంగా పూజలకు తీసుకువెళ్ళారు. ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ సభ్యులు ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, ఆమె ఆశీర్వాదం పొందారు.

## దుర్గాదేవి ఆశీర్వాదం, శాంతి కొరకు ప్రార్థన

ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ సభ్యులు, తమ భక్తి మరియు ఆశీస్సులు అమ్మవారికి అర్పించి, కోరుట్ల పట్టణ ప్రజలతో పాటు దేశ ప్రజలందరినీ అమ్మవారి క్షేమం కోసం ప్రార్థించారు. 'దుర్గామాత అన్ని కష్టాలు తొలగించి, సమాజంలో శాంతిని తెచ్చేందుకు మనకు దీవెనలు ప్రసాదించాలి'అని అధ్యక్షులు లక్ష్మీరాజం పాత్రికేయ బృందం చెప్పారు.

## నవదుర్గ మార్కండేయ మందిరంలో పూజలు

అలాగే, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ సభ్యులు,కోరుట్ల పట్టణంలోని శ్రీ నవదుర్గ మార్కండేయ మందిరంలో కొలువై ఉన్న దుర్గాదేవిని కూడా దర్శించుకున్నారు. తొమ్మిదవ రోజు అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకుని, పూజలు చేసి ఆశీర్వాదం పొందిన వారు, సమాజానికి శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం అమ్మవారికి ప్రార్థన చేశ్నా.ఈ కార్యక్రమంలో, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ సభ్యులు ఆత్మీయంగా కలిసి, తమ భక్తిని పంచుకున్నారు. వారు, ఇకపై ఈ తరహా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పులు, విలువైన సందేశాలు పంపేందుకు కృషి చేస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బండ్ల రవి, ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే



- తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎమ్మెల్యే. గిత్త జయసూర్య.
- నియోజకవర్గ ప్రజలకు తిరుమలేశుని చల్లని దీవెనలు కలగాలని కోరుకున్న... గిత్త.

**నేటి సాక్షి నందికొట్కూర్, సెప్టెంబర్ :30 :** శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ని నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యులు గిత్త జయ సూర్య దంపతులు కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో రైతులు వ్యవసాయ కూలీలు తో పాటు అన్ని వర్గాల ప్రజలపై తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అందరూ సుఖశాంతులతో ప్రశాంత జీవనం కొనసాగించాలని ఆ ఏడుకొండలవాడిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. విజయదశమి పర్వదినం సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించినట్లుగా నియోజకవర్గంలో చెడుపై మంచి పై ప్రజలు విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

# నరసింహునికి శేష వాహన సేవ



**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** బీర్పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు దసరా శరన్న నవరాత్రుల్లోభాగంగా స్వామివారికి శేష వాహన సేవ నిర్వహించడం జరిగింది. శేష వాహన సేవపై స్వామివారిని ఊరేగింపుగా ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి తదుపరి స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతి ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వొద్దిపర్తి సంతోష్ చార్యులు, ఆలయ మాజీ చైర్మన్ గోనె రమణారావు, మాజీ ధర్మకర్త, కాసం మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్, వంగపెల్లి కృష్ణారావు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు దుర్గాదేవి అవతారం లో అమ్మవారు... భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు రామచంద్రాపురం మండలంలోని గోసంరక్షణ శాలలో సూరావారిపల్లి పల్లిలో శరన్నదసరా ఉత్సవాలు ఏకవీర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది దసరా నవరాత్రుల తొమ్మిదవ రోజు సందర్భంగా అమ్మవారు దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ధైర్యం, శక్తి ,విజయాలకు ప్రతీక అయిన దుర్గామాతను దర్శించిన భక్తులందరూ అపారమైన ఆధ్యాత్మిక ఆనందాన్ని, ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని ఆస్వాదిస్తున్నారు అనంతరం ఆలయ అర్చకులు ధూని పూజ అజ్ఞానాంధకార నిర్మూలన గోపూజ గోమాతకు అర్చన, నైవేద్యం సమర్పించారు అమ్మవారికి మహామంగళహారతి దుర్గామాత కరుణా కటాక్షాల కోసం ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు భజనలు, కోలాటాలు శక్తి, భక్తి నింపిన గానాలతో భక్తులను అలరించాయి అనంతరం అన్నప్రసాదం వందలాది భక్తులకు సమర్పించారు తొమ్మిది రోజులపాటు సాగిన దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధ, ఆధ్యాత్మిక వైభవం, సేవా కార్యక్రమాలతో ఘనంగా ముగిశాయి

# సునీత లక్ష్మారెడ్డి ని ఘనంగా సన్మానించిన ఆలయ కమిటీ



**నేటి సాక్షి (జిన్నారం) :** జిన్నారం మండల కేంద్రంలో వన దుర్గ ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న నర్సాపూర్ బి ఆర్ ఎస్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజలందరికీ అమ్మవారి కృప కటాక్షం ఉంటుందని అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని ప్రజలంతా సుఖ సంతోషాలతో వెలగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆలయ నిర్మాణానికి ఎంతో సహకారం అందించిన సునీత లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడు మాకు సహాయ సహకారాలు అందిస్తున్న సునీత లక్ష్మారెడ్డికి గ్రామస్తులు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వెంకటేశం గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంద రమేష్, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రాము, మల్లేష్, మహేష్ యాదవ్, యాదయ్య, ఆలయ కమిటీ సభ్యులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# శ్రీ శక్తి పీఠం లో వైభవోపేతంగా ముగిసిన దసరా ఉత్సవాలు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** రాయల చెరువు లో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో మంగళవారం శ్రీ దశమహావిద్యా దేవతల దివ్యోత్సవములు తొమ్మిదవ రోజు కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ రాజశ్యామలా దేవికి విశేష పంచామృత అభిషేకం, హోమం మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ రాజశ్యామలా దేవి రూప అలంకరణలో , విశిష్ట పూజ, హోమము, పూర్ణాహుతి నిర్వహించారు. స్త్రీమూర్తులకు సువాసిని పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు.అందరికీ అన్న ప్రసాద వితరణ చేయడము జరిగినది.సాయంత్రం కళాకారులచే గాన కచేరి, జగద్గురువుల దివ్య సమక్షంలో పూజ్యశ్రీ మాతాజీ వారిచే శ్రీ మరకత శక్తికాళీ దేవికి శ్రీ రాజశ్యామలా దేవి రూప అలంకరణలో దర్బారు సేవా నిర్వహించారు